Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 197 పేజీలు 8 వెల : 5 గురువారం 05 ఫిబ్రవరి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



తెలంగాణ మిర్చి రైతులకు
## గుడ్ న్యూస్
ఎనుమాముల మార్కెట్‌లో భారీగా పెరిగిన ధరలు
దేశీ మిర్చి క్వింటా 41,200



## హిందూ ద్రోహి పార్టీ వైసీపీ
హిందుత్వం ఒక ధర్మం
వైసిపి హయాంలో అనేక దుర్ఘటనలు
విమర్శలతో కూడిన వీడియో విడుదల చేసిన నాగబాబు



## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో
తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని
టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు



# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

2వ

'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్లపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు.

- అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
- ఏడాదిన్నర కాలంగా ప్రజలను మభ్యపెడుతున్న బాబు
- తిరుమల నెయ్యిలో జంతువు కొవ్వు అంటూ దుష్ప్రచారం
- దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
- కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు అభ్యంతరకరం
- అంబటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం జగన్



## తిరుమల జోలికి వస్తే వినాశనం తప్పదు
దేవదేవుడికి అపచారం చేస్తే అంతే సంగతులు
వైసిపికి టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి హెచ్చరిక



## బడ్జెట్ కసరత్తులో ఆర్థిక మంత్రి పయ్యావులు

వివిధ శాఖల అధికారులతో ప్రీ-బడ్జెట్ సమాలోచనలు
ఐదుశాఖలకు చెందిన మంత్రులతో రసు భేటీలు
14న బడ్జెట్ సమర్పణకు ముమ్మరంగా కసరత్తు

అమరావతి: ఈనెల 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టను న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఆ శాఖ అధికారులు ఈ పక్రియను వేగవంతం చేశారు. బడ్జెట్ కసరత్తులో భాగంగా ఆర్థిక మంత్రి వరుసగా ప్రీ-బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఐదు శాఖలకు చెందిన మంత్రులతో సమావేశాలు పూర్తయ్యాయి. మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, గొట్టిపాటి రవి కుమార్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనితలతో వరుస సమావేశాలు జరిపారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ శాఖల మంత్రులు తమ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రికి సమర్పించారు.



# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.



## చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు వారిద్దరూ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు, పవన్ మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను వైకాపా రెచ్చగొడుతోందని.. ఆ కుట్రలను ఎదుర్కొనేందుకు, ఆ పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీనికోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కిందిస్థాయిలో తెదేపా, జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టేలా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా చంద్రబాబు, పవన్ ప్రాథమికంగా చర్చించినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నాక ఇద్దరి మధ్య సమావేశం మొదలైంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సున్నితమైన అంశాలపై విపక్షం రెచ్చగొట్టే ప్రయత్నాలు, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.
అలాగే రాజ్యసభ ఎన్నికలు, నియామక పదవులు, కూటమి పక్షాల సమన్వయం, వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టడంపై చర్చించనున్నట్లు సమాచారం. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్లు తెలుస్తోంది.



స్పీకర్ తీరు రాజ్యాంగానికే
## గొడ్డలి పెట్టు
కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం

ఉత్తేజిత దినపత్రిక


# కేంద్ర బడ్జెట్‌లో దళిత, గిరిజనులకు ఘోర అన్యాయం...

**సామాజిక న్యాయం పేరుతో కేంద్ర బడ్జెట్ మోసం... కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (ఖఫ్రూ)**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




. ఎమ్మిగనూరు ఫిబ్రవరి 4 బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్‌లో దళితులు, గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (ఖఫ్రూ) మండలప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న , ఉపాధ్యక్షులు సుమల ఆంథోనీ, కలగొట్ల రాజా రమేష్ , సుమాల రాజు , అరుణ్, గుడికల్ ఆనందు లు అన్నారు.

భారతదేశ జనాభాలో దళితులు (ాజ) 16.6 శాతం, గిరిజనులు (ాు) 8.8 శాతం ఉన్నప్పటికీ, వారి అభివృద్ధికి కేటాయించిన నిధులు జనాభా శాతానికి అనుగుణంగా లేవు.

మొత్తం కేంద్ర బడ్జెట్ వ్యయం సుమారు ?48 లక్షల కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ సాధారణ పథకాలకు 10,94,513 కోట్లు కేటాయించగా దళితుల కోసం రాజ ఉపప్రణాళిక (ాజుశ్రా) కింద కేటాయింపు సుమారు ?1.65 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారు . ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 15 శాతం మాత్రమే. గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్ లో 3 వేల కోట్లు తగ్గింది.

పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ 18892 కోట్లు కేటాయిస్తే 2432 కోట్లు ఖర్చు చేయలేదు అలాగే ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ 10094 కోట్లు కేటాయిస్తే 5135 ఖర్చు చేయలేదు. 49 % మాత్రమే చేశారు. ఇదేవిధంగా గిరిజనుల కోసం ాు ఉప ప్రణాళిక (ుశ్రా) కింద కేటాయింపు సుమారు ?1.05 లక్షల కోట్లు మాత్రమే. గత సంవత్సరం కేటాయించిన 1.68 లక్షల కోట్ల ఖర్చు 88101.41 కోట్లు చేసింది. 52% మాత్రమే ఖర్చు చేసింది. కేటాయింపులు పెంచినట్లు చూపిస్తూ ఖర్చు చేయడంలో వివక్షత చూపిస్తున్నారు.

దళిత, గిరిజనుల జనాభా సుమారు 25 శాతం ఉన్నప్పటికీ, బడ్జెట్‌లో వారికి నిధులు ఖర్చు చేయకుండా ఎలా అభివృద్ధిలోకి వస్తారో మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఇది రాజ్యాంగ విరుద్ధం, సామాజిక న్యాయానికి విరుద్ధం.

ప్రధాన మంత్రి దక్ష ఔర్ కుశలత సంపాన్ హిత్రహి గ్రావీ ణాూఖూం) యోజన 130 కోట్లు కేటాయిస్తే 60 కోట్లు ఖర్చు 56% మాత్రమే చేసింది.

50 % వెంచర్ కాపిటల్ ఫండ్ ఫర్ ాజం ఖఅఽ ాదీజం . 0.02 కోట్లు కేటాయిస్తే 0.01 కోట్లు ఖర్చు చేశారు.

విద్యా రంగంలో దళిత, గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు తగ్గడం, గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు, గురుకుల కళాశాలలకు తగిన నిధులు లేకపోవడం దుర్మార్గం. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నిరుద్యోగ సమస్య ఎక్కువగా దళిత, గిరిజన యువతను ప్రభావితం చేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ పూర్తిగా అమలు కావడం లేదు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.

గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రులు, విద్యాసంస్థలు, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతులు ఇప్పటికీ తక్కువగా ఉన్నాయి. అటవీ హక్కుల చట్టం (ఫ్రీ=ూ) అమలు పూర్తిగా జరగడం లేదు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ చర్యలు తీసుకోవాలి:

ాజుశ్రా, ుశ్రా నిధులను జనాభా శాతానికి అనుగుణంగా పెంచాలి.

దళిత, గిరిజన విద్యార్థులకు పూర్తి స్కాలర్‌షిప్‌లు అందించాలి.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలి.

గిరిజనులకు భూమి, అటవీ హక్కులు పూర్తిగా అమలు చేయాలి.

సామాజిక న్యాయం కోసం ప్రత్యేక బడ్జెట్ చట్టం రూపొందించాలి.


దళిత, గిరిజనులకు దయ కాదు హక్కు కావాలి.

సామాజిక న్యాయం మాటల్లో కాదు బడ్జెట్‌లో కనిపించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మనువాద మతోన్మాద కేంద్ర ప్రభుత్వం దళిత, గిరిజనులు పట్ల చూపుతున్న కులదురంకార చర్యలకు వ్యతిరేకంగా వీ=ా ఆఫీస్ ముందు ధర్నా చేసిన అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారూ ఈ కార్యక్రమంలోఇఎ ాఖీ×. విజయ్ ఆర్డీఎస్ కుడి కాలువ కన్వీనర్ గుడికల్ స్వామి దాసు కెవిపిఎస్ నాయకులు కలుగొట్ల రంగన్న, నల్లన్న , దినకర్, బాబు సొగనూర్ రాముడు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ నిమిత్తం ఎమ్మిగనూరు పర్యటన

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 4 బుధవారం మండలం కలుగొట్లకు విచ్చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి స్వాగతం-సుస్వాగతం తేదీ: 06-02-2026 (శుక్రవారం)

కావున ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా మనవి.

# జిల్లా నాయకత్వానికి కొత్త ఊపిరి,పార్టీకి కొత్త శక్తి -- కర్నూలు జిల్లా రాజకీయాల్లో నూతన అధ్యాయానికి నాంది రేపటి రోజు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఫిబ్రవరి 4 బుధవారం**




ఈరోజు అనగా 5/02/2026 గురువారం ఉదయం 10:00గంటలకు కర్నూలు జిల్లా నూతన అధ్యక్షురాలిగా వాల్మీకి ముద్దుబిడ్డ, నూతన నాయకత్వానికి నిదర్శనం, శ్రీమతి గుడిసె కృష్ణమ్మ ప్రమాణ స్వీకారం మరియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం శు భసందర్భంగా వీ.=.జ కన్వెన్షన్,సుంకేసుల రోడ్డులో జరిగే ఈ చారిత్రక కార్యక్రమాన్ని ఘనంగా, గౌరవప్రదంగా విజయవంతం చేయాల్సిన బాధ్యత మన అందరిదీ.ఈ కార్యక్రమానికి మన ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలివెళ్లి పార్టీ బలం -- ప్రజల నమ్మకం చూపించాలి అని మనవి చేస్తూ....

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 4 బుధవారుమురాయలసీమ ప్రాంతానికి సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చే కీలకమైన ప్రాజెక్ట్ అయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఋఋశ్రీఋంవవఋ ాఱట ×తీతీఱస్త్రaఱశీa ాఽష్ట్రవవఎవ) ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పరస్పర అవగాహనతో నిలిపివేయడం వల్ల, రాయలసీమ రైతులు మరియు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిర్ణయంతో రాయలసీమ ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందకుండా చేసి, రైతులు మరియు సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించే పరిస్థితి ఏర్పడిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో, రాయలసీమకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని ప్రజల దృష్టికి తీసుకువచ్చేందుకు,అలాగే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలనే డిమాండ్‌తో,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభఫిబ్రవరి 5వ, 2026,తేదీ (గురువారం) ఉదయం 10:00 గంటలకు,నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పోతిరెడ్డిపాడు గ్రామ పరిధిలో, శ్రీశైలం జలాశయం సమీపంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ప్రాంతంలో నిర్వహించబడుతుంది. ఈ సభలో రాయలసీమ జిల్లాలకు చెందిన రైతులు ఎదుర్కొంటున్న సాగు నీటి కొరత, ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యలు, మరియు రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రాధాన్యతపై పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా మాట్లాడనున్నారు.

అలాగే, రైతులు-ప్రజల హక్కులను కాలరాసే ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా తీవ్ర నిరసన వ్యక్తం చేయనున్నారు. కావున, ఈ అత్యంత కీలకమైన బహిరంగ సభకు రాయలసీమ ప్రజలు, రైతులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, రాయలసీమకు నీరు -- రాయలసీమకు న్యాయం అనే ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వినమ్రంగా కోరుతున్నాము.,మీ బుట్టా రేణుక పార్లమెంట్ సమన్వయకర్త,మాజీ పార్లమెంట్ సభ్యురాలు,కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.

# ఎమ్మిగనూరు అభివృద్ధికి 2024 లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు పరచాలి: సిపిఐ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 4 బుధవారం చంద్రబాబు నాయుడు 2024 లో ఎన్నికల సందర్భంగా ఎమ్మిగనూరు అభివృద్ధికి ఇచ్చిన ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రంగన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ తెలిపారు.

ఈ నెల 6న ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్న సందర్భంగా 2024 గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తు చేస్తూ సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి పంపన గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి రెండు సంవత్సరాల కావస్తున్న నేటికీ అమలు కాని అనేకమైన హామీలు వాగ్దానాలకే పరిమితం అయ్యాయని వారు గుర్తు చేశారు ముఖ్యంగా పశ్చిమ ప్రాంతం కరువు,వలసలు, రైతుల ఆత్మహత్యలను నివారిస్తాం ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని చేపట్టి రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు అతిలేదు గతి లేదని వారు గుర్తు చేశారు. గురు రాఘవేంద్ర ఎత్తిపోతుల ప్రాజెక్టు నిర్వహణకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామని చెప్పారని,ఎమ్మిగనూరు ప్రాంతంలో చేనేత సామాజిక వర్గ కుటుంబాలను ఆదుకోవడానికి టెక్స్ టైల్ పార్క్ త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,కానీ నేటికీ పూర్తి కాకపోవడంతో నిత్యం చేనేత కుటుంబాల బతుకులు భారమై బలవంత మరణాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు.

# జిల్లా విద్యా అభివృద్ధికి సహకరించని సీఎం గో బ్యాక్ విద్యార్థి యువజన సంఘాల పిలుపు.




**జిల్లా విద్యారంగా సమస్యలపై మాట్లాడి వాటి ఆమలకు హామీ ఇవ్వకపోతే సభను అడ్డుకుంటాం**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఫిబ్రవరి 4 బుధవారం**

నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు జిల్లాకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఏ విధంగా జిల్లా ప్రాంతానికి వస్తారని ఎమ్మిగనూరులోని ఈరోజు కెవిపిఎస్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులు రంగప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, పిడిఎస్ జిల్లా కార్యదర్శి, మహేంద్ర, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్, బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కార్యదర్శి శేఖర్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్, డిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్, వైయస్సార్ విద్యార్థి సంఘం నాయకులు సాయి, పిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అఫ్రిద్ ఆర్ యుఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ, ఆర్ ఏ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత ఉన్నత విద్య దూరం చేయాలన్న ఆలోచనతో పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని వారి తల్లిదండ్రులు అప్పులు తెచ్చి మరి కాలేజ్ ఫీజులు కడుతున్నారని అన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులు సర్టిఫికెట్ కోసం కళాశాల దగ్గరికి వెళ్తే పెండింగ్ ఉన్న కాలేజీ ఫీజులను చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని యాజమాన్యం చెప్పడం వల్ల చాలామంది విద్యార్థులు యూనివర్సిటీలోనే వారి సర్టిఫికెట్లు పెట్టి దూర ప్రాంతాలకు వలసలు వెళ్లి బ్రతికే పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో కనిపిస్తా ఉందని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో వైద్యం,విద్య పూర్తిగా ప్రైవేటుపరం చేసే ఆలోచనలు కూటమి ప్రభుత్వం చేస్తుందని ఈ ఆలోచనలను విరమించుకోవాలని అన్నారు. తక్షణమే ఆదోనిలోని మెడికల్ కళాశాలను ప్రభుత్వమే పూర్తి చేసి గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారన్నారు. జిల్లాలో జాతీయ న్యాయ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని పత్రికా ప్రకటనలు ఇవ్వడం తప్ప ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించలేదని ఈరోజు న్యాయవిద్య కోసం ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు అసలు భయ పరిస్థితి కర్నూలు జిల్లాలోని విద్యార్థులకు నెలకొందని వారన్నారు. తక్షణమే జిల్లాలో న్యాయ యూనివర్సిటీలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా 10,500 మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పట్టణ ప్రాంతాలకు వలసలకు వెళ్తున్న వాటిని నివారించడంలో అధికారుల అన్నారు విఫలం చెందారని అన్నారు. పేరుకు మాత్రమే సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కొంతమంది వ్యక్తులకు దారా దత్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు ప్రతి మండలానికి కనీసం 2 చొప్పున ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న క్లస్టర్, ఉర్దూ యూనివర్సిటీల భవన నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలి. రాయలసీమ, క్లస్టర్, ఉర్దూ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న ఉపకులాపతి, ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్కు నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తూ ఈ డిమాండ్లన్నిటిని తక్షణమే అమలు చేస్తామని ఆరో బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు హామీ ఇవ్వకపోతే ఆ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని వారు తెలిపారు. అనంతరం మోహన్ బాబు యూనివర్సిటీ ని వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో శివ సర్కిల్లో మోహన్ బాబు దిష్టిబొమ్మను కాల్చడం జరిగింది,

విద్యార్థు సంఘాలు నాయకులు విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు చేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీలో 27 కోట్ల రూపాయలు విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేశారని విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల సంఘాల దగ్గర వచ్చారు దానిపైన విద్యార్థి సంఘాల నాయకులు విద్యాశాఖ మంత్రి గారికి, విద్య కమిషనర్ గారికి, రాష్ట్ర గవర్నర్ గారికి, మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల గురించి వినతి పత్రాలు పంపడం జరిగింది అదేవిధంగా తిరుపతి కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాకు వెళ్తుండగా ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్ ఉపాధ్యక్షు వినోద్ మోహన్ బాబు 30 మంది బౌన్సర్లు పంపి కిడ్నాప్ చేయడం మోహన్ బాబుకు మంచు మనోజ్ కు ఇది సరైన కాదని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు కావున వెంటనే మోహన్ బాబును మంచు మనోజ్ ను పై క్రిమినల్ కేసు పెట్టాలి అరెస్ట్ చేసి జైలు పంపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు రాబోయే కాలంలో ఏ యూనివర్సిటీలో అయినా విద్యార్థి సంఘాల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన దాడులు చేసిన సహించబోమని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాము, శ్రీనివాసులు, శశిధర్, బాల శివ, నరేంద్ర, పార్థసారథి, జై చంద్ర, పవన్ యువజన సంఘాల నాయకులు విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.


# రైతులకు రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలుపంపిణీ

**:అర్హులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి..04**







నందికొట్కూరు నియోజకవర్గంకొత్తపల్లి మండలం, శివపురం గ్రామంలో, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మనభూమి మన హక్కు కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని శివపురం గ్రామ 445 మంది రైతులకి రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలుపంపిణీచేశారు. సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య , మాట్లాడుతూ రైతులందరూ సంతోషంగా ఉండాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం ఏవైతే తప్పులు చేసిందో వాటిని తొలగించి రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు తప్పులుంటే రికార్డులు ప్రకారం సరిచేసి అందిస్తామన్నారుఅంతరం: ముఖ్యమంత్రిసహాయనిధి( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన మల్లెల పుల్లమ్మ రూ 117252/- లు,

ఎదురుపాడు గ్రామానికి చెందిన, బోయ శేషమ్మ కు రూ 68818/- లు, శివపురానికి గ్రామానికి చెందిన, రహీంబి కిరూ 47617/- లు,సింగరాజు పల్లె గ్రామానికి చెందిన, చంద్ర కళావతమ్మ కు రూ 65000/- లు మంజూరైన చెక్కును లబ్ధిదారులకు మండల కూటమి నాయకులతో కలసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జి నారపరెడ్డి, శివపురం సర్పంచ్ శేఖర్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి**




: మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సాంకేతికతను అలవర్చుకొని ఉన్నత లక్ష్యంతోచదవాలని బేతంచేర్ల పట్టణ నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,అన్నారు. సైన్స్ క్విజ్ పోటీలలో ప్రతిభ చాటిన సరస్వతి శిశు మందిరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు చెప్పే పాటలను విద్యార్థులు శ్రద్ధగా వినాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోమారుతి కృష్ణ శర్మ,మద్దిలేటి,మధు కుమార్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బేతంచర్ల లో వైసిపి నుండి టిడిపిలోకి చేరిక



**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

: బేతంచేర్ల పట్టణంలోని ఆయా కాలనీలకు చెందిన వైసిపి కార్యకర్తలు బుగ్గన కుటుంబకులు బుగ్గన చంద్ర రెడ్డి,బుగ్గన విజయలక్ష్మి,బుగ్గన ఉదయ్ కిరణ్ రెడ్డి,తాసిల్ పేటకు చెందిన నజీర్,మక్బుల్,వారి కుటుంబ సభ్యులు సంజీవ నగర్ కాలనీకి చెందిన మధు,చనుగొండ్ల ఎర్రమల,కొంతమంది మహిళలు పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, ఆధ్వర్యంలోటిడిపిలోచేరారు. మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,వారికి పార్టీ కండవలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే పార్టీలోచేరే వారికి కూడా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లా నాగయ్య,బుగ్గన ప్రభాకర్ రెడ్డి, బుగ్గన ఆనంద్ రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థికబకాయిలను విడుదల చేయాలి-యుటీఎఫ్

**మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు దావీదు**



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు : ఫిబ్రవరి 4 బుధవారం గత ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక అంశాలలో తీవ్ర అన్యాయం జరిగింది. అంతేకాకుండా వివిధ రకాల బకాయిలు 30వేల కోట్ల రూపాయల మేరకు పేరుకు పోయినవి వీటిని వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు యస్. దావీదు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయకార్యాలయంలో పి. గురుస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని ఆశించినప్పటికీ గత 2 సం॥లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్ప మా సమస్యలు తీరలేదన్నారు. దీపావళి కానుక ఒక డిఏతో సరిపెట్టారు. సంక్రాంతి కానుకగా 1100కోట్లు డిఏ బకాయిలు చెల్లింపుకు కేటాయించినా, 50% మందికి కూడా బకాయిలు జమకాలేదన్నారు. అన్నిటికీ మించి ఉద్యోగులకు 12వ పిఆర్సి 01.07.2023 నుండి అమలు కావలసి ఉంది. గత ప్రభుత్వం 12వ పిఆర్సి కమీషనరు నియమించినా, ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేసారు. వారు రాజీనామా చేసి 18 నెలలు గడచినా ఇంకా కొత్త కమీషనర్ను నియమించలేదు. ఇప్పటికే 30 నెలలపాటు రావలసిన పిఆర్సి ప్రయోజనాలు కోల్పోతున్నాము. సకాలంలో డిఏలు ఇవ్వకుండా వాయిదా వేస్తున్నారు. రిటైరు అయినవారికి 18 నెలల కాలంగా గ్రాట్యుటీ, లీవు ఎన్ క్యాష్మెంట్ చెల్లించడం లేదు. వీటన్నిటి నేపథ్యంలో ఉ ద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో అసంతృప్తి రోజు రోజుకూ పెరుగుతున్నదన్నారు. ఇది మరింతగా పెరుగకుండా ప్రభుత్వం సకాలంలో స్పందించి ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా అధ్యక్షులు జె. ఎల్లప్ప, రాష్ట్ర కార్యవర్గసభ్యులు యం. నాగరాజు, జిల్లా కార్యదర్శులు బాబు, కౌలన్న ఆడిట్ కమిటీ కన్వీనర్ వై. రామాంజినేయులు, ఆడిట్ కమిటీ సభ్యులు చంద్రపాల్ వివిధ మండలాల నాయకులు యం. రాజు, ఏ. భాస్కర్, ఏ. రవికుమార్, రాఘవేంద్ర, నరసింహులు, ఉస్సేనీ, శాంతన్న, కె. నాగరాజు, లక్ష్మన్న, భాగ్యరాజు, పాలాగి,ఖాజన్న, లోకనాథ్, రాజు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 6 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు పర్యటన

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



, ఎమ్మిగనూరు ఫిబ్రవరి 4 బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో హెలిప్యాడ్, ప్రజావేదిక తదితర ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ , జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ,టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ

# నందికొట్కూరు మారుతి నగర్‌లో ఉద్రిక్తత చర్చి సౌండ్ వివాదం పోలీస్ స్టేషన్ వరకు..



**నందికొట్కూర్.ఉత్తేజిత ప్రతినిధి.. ఫిబ్రవరి.04**




నందికొట్కూరు పట్టణంలోని మారుతి నగర్‌లో బుధవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చర్చి వద్ద వినిపించే శబ్దం (సౌండ్) తగ్గించే విషయంపై రెండు వర్గాల మధ్య మాటామాటా పెరిగి గొడవకు దారితీసినట్టు సమాచారం.

ఈ గొడవలో ఒక శివ స్వామిపై దాడి జరిగిందని ఆయన అనుచరులు ఆరోపిస్తున్నారు. చిన్న వివాదంగా ప్రారంభమైన విషయం క్రమంగా పెద్దదిగా మారి చివరకు పోలీస్ స్టేషన్ వరకు చేరింది. ఘటనపై ఇరు వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ పోలీసులకు ఫిర్యాదులు చేసినట్టు తెలిసింది.

దాడి జరిగిందని ఆరోపిస్తూ కొందరు శివ స్వాములు పోలీస్ స్టేషన్ ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులకు మరియు నిరసనకారులకు మధ్య స్వల్ప తోపులాట జరిగినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు పోలీసులు ప్రాంతంలో అదనపు బలగాలను మోహరించారు. మారుతి నగర్ పరిసరాల్లో అప్రమత్త వాతావరణం కొనసాగుతోంది.

ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు ఇరు వర్గాల ఫిర్యాదులను స్వీకరించి విచారణ ప్రారంభించినట్టు సమాచారం.

# ఆదోని నీ జిల్లాగా ప్రకటించని సీఎం చంద్రబాబు నాయుడు గారి పర్యటనను అడ్డుకుంటాం ,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



, ఆదోని ఫిబ్రవరి 4 బుధవారం రాష్ట్రంలోనే రాయలసీమ జిల్లాలోని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని జిల్లాగా ప్రకటించడంలో నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 6 వ తేదీన ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయడానికి వస్తున్న, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి పర్యటనను అడ్డుకుంటామని ఆదోని జిల్లా సాధన, విద్యార్థి ,యువజన ,ప్రజాసంఘాల, జేఏసీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కమల గణేష్, శేఖర్ నాయుడు, ఉదయ్ కుమార్, అఫ్రిద్ , సత్యనారాయణ రెడ్డి, కృష్ణ, రాజీవ్, ఇస్మాయిల్, రఘు, మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం అయినా ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ ,ఆలూరు నియోజకవర్గాల అభివృద్ధి విద్యా ,వైద్యం త్రాగు ,సాగునీరు, పరిశ్రమలు, నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఐదు నియోజకవర్గాల ప్రజలు కోరుకున్న కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆదోని జిల్లాపై ఎటువంటి స్పందన లేకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ , అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పైగా అయినా కూడా పశ్చిమ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయినా కూడా ఈ ప్రాంతంలో ఎలా పర్యటిస్తారని మా ప్రాంత గడ్డపైన అడుగుపెట్టే హక్కు సీఎం నారా చంద్రబాబునాయుడు గారికి లేదని పశ్చిమ ప్రాంతంలో కరువు కాటకాలతో అనేక కుటుంబాలు వలసలు వెళుతూ తమ పిల్లల చదువులు మధ్యలో వదిలేసి తమ వెంటబెట్టుకొని వెళ్తున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ మా ప్రాంత సమస్యలు మీ కంటికి ఎందుకు కనిపించవు అని వారు హెచ్చరించారు , ఆదోని జిల్లాగా ప్రకటించాకే ఎమ్మిగనూరు పర్యటనకు రావాలని లేకపోతే ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బతకన్న, స్వామిదాసు, బాలరాజు, నీలకంఠప్ప, ప్రసాదు, అనిల్ పాల్గొన్నారు

# గాడితప్పుతున్న పార్లమెంట్ సమావేశాలు !



పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టటం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్దతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది. గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్ధతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుం టోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్దంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్÷–కే చెల్లింది. అమెరికా –భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపోస్షల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే– వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్–ఇండియా యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా– భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక– తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్,

దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే

దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్ధతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాల్ల బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదరింపులకు లొగివుంటే ఎప్పుడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే.. ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదు.

పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా, జారుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి.

# సంయమనంతో టిడిపి కార్యకర్తలు

## రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా బాబు కంట్రోల్

## వైసిపి ఉచ్చులో పడకుండా చూసుకుంటున్నాం

### హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనకు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ఎలాంటి పొంతన లేదని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గత రెండు రోజుల్లో జరిగిన పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తల కోపాన్ని అదుపు తప్పకుండా సంయమనం పాటించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నాయకులకు వాస్తవాలను వివరించి, రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను గుర్తు చేసి.. వైసీపీ ఉచ్చులో పడకుండా నియంత్రించామన్నారు హోంమంత్రి. టీడీపీ కార్యకర్తలను గత 20 నెలలుగా పూర్తి అదుపులో పెట్టాం కాబట్టే రాష్ట్రంలో మంచి వాతావరణం నెలకొందని తెలిపారు. కార్యకర్తల కడుపు మంటను అర్థం చేసుకున్నప్పటికీ, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా సరైన సమయంలో హితబోధ చేసిన నాయకుడు చంద్రబాబు అని అనిత కొనియాడారు. గతంలో 'బోసు డీకే' అనే పదానికి బూతు సృష్టించి టీడీపీ కార్యాలయంపై జగన్ దాడి చేయించారని గుర్తుచేశారు. ఆ పదానికే తన కార్యకర్తలకు బీపీలు వచ్చాయని జగన్ సమర్థించుకున్నారని మంత్రి తెలిపారు. వైసీపీ నేతలు అసభ్య పదజాలంతో దూషిస్తుంటే కూడా తమ అధినేత ఇప్పటికీ సంయమనం పాటించమని సూచిస్తున్నారని హోంమంత్రి అన్నారు. హింసను,
విధ్వంసాన్ని ప్రోత్సహించి ప్రజలను జగన్ భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. బూతులు, హింసాత్మక చర్యలతో వైసీపీ నేతలను ప్రోత్సహించారే తప్ప ఏనాడైనా తప్పని చెప్పారా అంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఒక క్రిమినల్ ఆలోచనా విధానాలను, విజనరీ ఆలోచనలను అర్థం చేసుకున్నారని అన్నారు. క్రిమినల్ ఆలోచనలతో రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు వైసీపీ యత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేయాలనే ఆలోచన రావాలంటేనే భయపడేలా రాజకీయ రౌడీలకు పోలీసు ట్రీట్మెంట్ ఇస్తామని మంత్రి అనిత వార్నింగ్ ఇచ్చారు.

# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !



తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయారయ్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు
లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా
కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరియిన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ప్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

# జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

**జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులకు పెద్దపీట**


**కాంగ్రెస్ తీరుతో మరోమారు తీవ్ర అసంతృప్తిలో జీవన్ రెడ్డి**



జగిత్యాల: జగిత్యాల జిల్లాలో మున్సిపల్ టిక్కెట్ల కేటాయింపు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కనున్నల్లోనే కేటాయించారు. ఆయన సూచించిన వారికే టిక్కెట్లు దక్కాయి. దీంతో కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మోమారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల టికెట్ల పంపిణీ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీట్ల పంపకంలో.. తన గొంతు కోశారని, కాంగ్రెస్ అధిష్ఠానం తన వర్గానికి న్యాయం చేయలేదని అనుచరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించి నట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఏడాదిన్నర కాలంగా సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనే ఘాటుగా విమర్శించారు. ఇప్పుడు టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ టికెట్ల కేటాయింపులో జీవన్ రెడ్డి రియాక్షన్‌పై జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ వద్ద భద్రతా ఏర్పాట్లు పెంచారు పోలీసులు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డి భవిష్యత్తు క్లైమాక్స్‌కు చేరుకుందనే చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి.

# సీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం

**రేవంత్ రెడ్డి విమర్శలపై మండిపడ్డ హరీష్ రావు**



హైదరాబాద్: కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారుహైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. విద్వేష రాజకీయాలకు, నరంలేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డినాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు. ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అని ఘాటు విమర్శలు చేశారు. అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్వినియోగం గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అన్నారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయి..? ఎలా అర్థం అవుతాయి రేవంత్ రెడ్డి..? నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

# రైతులకు తీవ్ర ద్రోహం చేసిన మోడీ

**ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి అమెరికాతో వాణిజ్య ఒప్పందపై అఖిలేశ్ విమర్శలు**

న్యూఢిల్లీ:భారత్ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఒప్పందంతో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం దేశ రైతులకు తీవ్ర ద్రోహం చేసిందని ఆయన ఫైర్ అయ్యారు. ఈ ఒప్పందం వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్‌ను తెరవడం.. దాదాపు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ద్రోహం చేసినట్లేనని ఆయన ఆరోపించారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'రైతులపై బిజెపి మళ్లీ దాడి చేసింది. ఈ ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. ఈ ఒప్పందం చేసుకోవాలని మీపై జరిగిన ఒత్తిడి ఏమిటి? అమెరికన్ వ్యవసాయోత్పత్తులు, ఆహార ధాన్యాలకు భారతదేశ మార్కెట్లను తెరవడం మన దేశ రైతులను మోసం చేయడమే. ఇప్పటికే దేశంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందే బిజెపి సభ్యులు, వారి మిత్రపక్షాలు విదేశీయుల ఏజెంట్లుగా ఉన్నారు. నేటికీ వారు విదేశీ ఏజెంట్లుగానే ఉన్నారు. బిజెపి సభ్యులు, వారి మిత్రులు పదేపదే స్వావలంబన, స్వదేశీ గురించి మాట్లాడతారు. అలాంటిది.. దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసినందుకు, అమెరికాతో ఒప్పందం చేసుకునేందుకు వారు ఎంత కమిషన్ సంపాదించారో ప్రజల్లోకి వెళ్లి చెప్పాలి' అని ఎక్స్ పోస్టులో అఖిలేష్ నిలదీశారు. అలాగే బిజెపి అనుసరిస్తున్న విధానాలు రైతులపై మాత్రమే కాకుండా దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలపై కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఎందుకంటే ఆహార ధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తుల నుండి లాభాలు ఆర్జించడానికి దారితీస్తుంది. దీనివల్ల కొత్తగా మధ్యవర్తులు ఆవిర్భవిస్తారు. ఫలితంగా అన్ని ఆహార పానీయాలు మరింత ఖరీదవుతాయి. అదే సమయంలో బిజెపీ ఈ కంపెనీల నుండి విరాళాలను కూడా సేకరిస్తుంది. దీనివలన ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయి. క్రమంగా ఇది మన రైతుల వ్యవసాయాన్ని, వారి ఆదాయాన్ని తగ్గిస్తుంది. వారి భూమిని ధనవంతులకు, కార్పొరేషన్లకు అమ్మవలసి వస్తుంది. భూమిని స్వాధీనం చేసుకోవమే బిజెపి, వారి మిత్ర పక్షాల అంతిమ లక్ష్యం అని అఖిలేష్ ఎక్స్‌లో తీవ్రంగా విమర్శించారు.

# ఎకరా భూమి కోసం దారుణం

అనంతపురం: అనంతపురం జిల్లాలోని శింగనమల మండలం తరిమెల గ్రామంలో దారుణ ఘటన జరిగింది. ఆస్తి వివాదాల నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అత్యంత అమానుషంగా హత్యకు గురయ్యారు. తరిమెల గ్రామానికి చెందిన నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నల్లప్ప మరణించిన తర్వాత ఆయనకు సంబంధించిన ఆస్తి పంపకాల విషయంలో మొదటి భార్య పిల్లలకు, రెండవ భార్యకు మధ్య గత కొంతకాలంగా తీవ్ర వివాదాలు నడుస్తున్నాయి. ఈ వివాదాలే ఇప్పుడు హత్య వరకు దారితీశాయి. నల్లప్ప రెండవ భార్య యల్లమ్మ(38) స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్నారు. యల్లమ్మ సహా ఆమె కుమారుడు చిన్నా(22)లను దారుణంగా చంపేశారు.

కొద్ది కాలం నుండి ఆ ఎకరా పొలంలో మాకూ సగం కావాలంటూ పెద్ద భార్య లక్ష్మీదేవి కొడుకులు ఇద్దరు ఎల్లమ్మతో గొడవ పడుతుండేవారు. ఆ గొడవల వల్ల సోమవారం అర్ధరాత్రి సమయంలో ముందస్తు ప్లాన్‌తో ఎల్లమ్మ ఆమె కొడుకు చిన్న ఇద్దరు ఇంటిలో నిద్రిస్తున్నప్పుడు ఒక్కసారిగా లక్ష్మీదేవి కొడుకులు ఓంకార్, జగజ్జీవన్ ఇద్దరూ వేటకొడవళ్ళతో వచ్చి ఎల్లమ్మ కొడుకును నరికారు. ఎల్లమ్మను వెంటాడి ఆమె తల నరికి తలను తీసుకొని గ్రామంలో ఉన్న నాగుల కట్ట మీద పెట్టి ఎవరైనా రండిరా ..! అంటూ పెద్దగా కేకలు వేస్తూ
లక్ష్మీదేవి కుమారులు రెచ్చిపోవడంతో గ్రామ ప్రజలు భయపడి ఇంటిలో నుంచి బయటికి ఎవరు కూడా రాలేకపోయారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి గాలిస్తున్నారు. మొదటి భార్య కుమారులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమిక సమాచారం. భూమి లేదా ఇతర ఆస్తుల పంపిణీలో తలెత్తిన ఘర్షణలే ఈ జంట హత్యలకు ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ ప్రకారం..

హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు తరిమెల గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ రెండు హత్యలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ కలహాలు ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జమాఖర్చులపై నిఘా

నిజామాబాద్:మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించనున్నారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోష ల్ మీడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ప్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు, రోడ్ షోలు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశిరచిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ.4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు. ప్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సోషల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక చూపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికి అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

------------------

# ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్..




మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారా? అయితే, మీకో గుడ్‌న్యూస్. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే కీలక నిర్ణయం తీసుకుంది. మ్యూచువల్ ఫండ్స్ రికరింగ్ పేమెంట్స్ కోసం ఆటో డెబిట్ లిమిట్‌ను రూ.1 లక్షకు పెంచింది. దీంతో ఎలాంటి ఓటీపీ అథెంటికేషన్ లేకుండానే బ్యాంక్ అకౌంట్ నుంచి పేమెంట్స్ చేయొచ్చు. ఆ వివరాలు తెలుసుకుందాం.

మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లు ఇకపై ఇ-మ్యాండెట్స్ ద్వారా అధిక మొత్తంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేకుండానే ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ మొత్తం ఇన్వెస్ట్ చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవకాశం కల్పిస్తోంది. ఇది ఫండ్స్ ఇన్వెస్టర్లకు మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. ఈ మేరకు ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో తీసుకున్న వివిధ నిర్ణయాలను గత శుక్రవారం ప్రకటించారు గవర్నర్ శక్తికాంత దాస్. ఈ సందర్భంగా మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్, ఇన్సూరెన్స్ ప్రీమియం పేమెంట్, క్రెడిట్ కార్డు బిల్స్ పేమెంట్స్ వంటి కేటగిరీలకు చేసే ఆటో డెబిట్ రికరింగ్ పేమెంట్లలో ఏఎఫ్ఏ అవసరం లేకుండానే చేసే పేమెంట్ల పరిమితిని రూ.1 లక్షకు పెంచుతున్నట్లు తెలిపారు.

గత శుక్రవారం మానీటరీ పాలసీ కమిటీలోని నిర్ణయాలను వెల్లడించారు గవర్నర్ శక్తికాంత దాస్. కీలక పాలసీ రేటు రెపో రేటును యథాతథంగా 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది వరుసగా ఐదోసారి వడ్డీ రేట్లను మార్చకుండా కొనసాగించడం. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు పెంచలేదు. ఈ సందర్భంగానే రికరింగ్ ట్రాన్సాక్షన్ల ఇ-మ్యాండెట్ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కస్టమర్ల సౌలభ్యం కోసం డిజిటల్ ట్రాన్సాక్షన్ల సెక్యూరిటీ, భద్రతను ఆలోచించి రికరింగ్ ట్రాన్సాక్షన్లకు ఇ-మ్యాండెట్ ప్రాసెస్‌ను ఆగస్టు 2019లో తీసుకొచ్చింది ఆర్‌బీఐ. ప్రస్తుతం అడిషనల్ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఏఎఫ్ఏ లేకుండా రూ.15 వేల వరకు చేయొచ్చు. దానిని దాటితే ఓటీపీ అథెంటికేషన్ అవసరమయ్యేది. అందుకు ముందు జూన్ 2022లో దీనిని అప్డేట్ చేసింది ఆర్‌బీఐ. ప్రస్తుతం నెలకు ఇ-మ్యాండేట్స్ అనేవి 8.5 కోట్లుగా నమోదవుతున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. వాటి విలువ సుమారు రూ.2,800 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వ్యవస్థ అనేది స్థిరంగా ఉందని, మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్స్, ఇన్సూరెన్స్ ప్రీమియం, క్రెడిట్ కార్డు బిల్ పేమెంట్స్ లకు సంబంధించిన ట్రాన్సాక్షన్ల సైతం అనేది రూ. 15 వేలకుపైగా జరుగుతున్నట్లు ఆర్‌బీఐ గుర్తించింది. దీంతో ఈ లిమిట్‌ను పెంచాల్సిన అవసరం ఉందని గుర్తించి రూ.1 లక్షకు పెంచినట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.

# టాటా కంపెనీ మరో ఝలక్..




టాటా మోటార్స్ మరో కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే కార్ల ధరలు పెంచుతున్నామని ప్రకటించిన టాటా కంపెనీ లారీలు, ట్రక్కుల వంటి కమర్షియల్ వాహనాల ధరలనూ పెంచనున్నట్లు తెలిపింది. వాణిజ్య వాహనాల ధరలు భారీగా పెరగనున్నాయి. జనవరి నుంచే కొత్త రేట్లు అమలులోకి వస్తాయి. కొత్త ఏడాది ప్రారంభం నుంచి తమ కార్ల ధరలు పెంచుతున్నట్లు దాదాపు అన్ని కంపెనీలు ప్రకటించాయి. అందులో టాటా గ్రూప్ సంస్థ టాటా మోటార్స్ సైతం ఉంది. జనవరి నుంచి కార్ల ధరలను పెంచుతామని ప్రకటించింది. తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. కార్ల ధరల పెంపుతో పాటు తమ సంస్థ నుంచి వస్తోన్న కమర్షియల్ వాహనాల ధరలను సైతం పెంచుతామని వెల్లడించింది. అంటే లారీలు, ట్రక్కుల వంటి వాణిజ్య వాహనాలూ మరింత ప్రియం కానున్నాయి. కార్లతో పాటే వాణిజ్య వాహనాల ధరల పెంపు సైతం వచ్చే ఏడాది జనవరి 1, 2024 నుంచి అమలులోకి వస్తాయని టాటా మోటార్స్ పేర్కొంది. మోడల్‌ను బట్టి పెంపు 3 శాతం వరకు ఉంటుందని తెలిపింది. అంటే ఒక్కసారిగా భారీగా ధరలు పెరగనున్నాయని చెప్పుకోవచ్చు. ఈ మేరకు డిసెంబర్ 10, 2023 రోజున వెల్లడించింది టాటా మోటార్స్. అలాగే ధరల పెరుగుదల గత తయారీ ఖర్చుల పెరుగుదలతో ఏర్పడిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది కంపెనీ. ఈ ధరల పెంపు అనేది వాణిజ్య వాహనాల్లోని అన్ని మోడళ్లకు వర్తిస్తుందని వెల్లడించింది.

టాటా మోటార్స్ వివిధ మోడళ్ల ప్రయాణికుల వాహనాలను విక్రయిస్తోంది. అందులో హ్యాచ్‌బ్యాక్ టియాగో నుంచి ప్రీమియం ఎస్‌యూవీల వరకు ఉన్నాయి. వాటి ధర రూ. 5. 6 లక్షల నుంచి రూ. 25. 94 లక్షల వరకు ఉంది. అయితే, వచ్చే జనవరి నుంచి ఈ ధరలు మరింత పెరగనున్నాయి. ఇప్పటికే మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హోండా, ఆడీ, హ్యూందాయ్ ఇండియా కంపెనీలు కార్ల ధరల పెంపు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టాటా మోటార్స్ షేర్లు బీఎస్ఈలో డిసెంబర్ 8వ తేదీన 1 శాతం మేర పడిపోయి రూ.714. 65 వద్ద స్థిరపడ్డాయి.

# 20 రూపాయలతో రూ.2 లక్షల ప్రమాద బీమా..

మీ బ్యాంక్ ఖాతాలో ఒక 20 రూపాయలు ఉంటే చాలు రూ. 2 లక్షల ప్రమాద బీమా పొందవచ్చు. ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవించి మరణించినా లేదా వైకల్యం సంభవించినా ఆపద వేళల అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం తీసుకొచ్చింది. ఈ పథకంలో చేరడం ఎలా? బీమా ఎలా పొందాలి అనేది తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ద్వారా సామాన్యులకు ప్రమాద బీమా సౌకర్యం అందుతోంది. పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినా లేకా వైకల్యం పొందినా ఈ స్కీమ్ అండగా ఉంటుంది. దీని కాలపరిమితి ఒక ఏడాది ఉంటుంది. ప్రతి ఏటా పొడిగించుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తి ఈ స్కీమ్‌లో చేరొచ్చు. ఇందుకోసం ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ ఖాతా తప్పనిసరిగా ఉండాలి. ఒకవేళ మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉంటే, అప్పుడు మీరు ఏదైనా ఒక బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరాల్సి ఉంటుంది. ఉమ్మడి ఖాతా విషయంలో పేర్లు ఉన్నవారందరూ ఈ పథకంలో చేరవచ్చు. ఎన్నారైలు కూడా ఈ పథకంలో చేరడానికి అర్హులు. కానీ క్లెయిమ్ చేయాల్సి వచ్చిన సమయంలో లబ్ధిదారుడికి/నామినీకి భారత కరెన్సీలో చెల్లింపు చేస్తారు. ప్రీమియం ఎంత, ఎలా చెల్లించాలి?

ఈ పథకం ప్రీమియంను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఏడాదికి రూ. 12 నుంచి రూ.20కి పెంచింది. ఈ పేమెంట్లకు ఆటో డెబిట్ ఆప్షన్ అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం జూన్ 1లోగా మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ పద్ధతిలో కట్ అవుతూ ఉంటుంది. ఒకవేళ జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతి ద్వారా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయినట్లయితే ఆ తేదీ నుంచి బీమా పథకం అమలు అవుతుంది. ప్రతి ఏడాది జూన్ 1లోగా పాలసీని పునరుద్ధరించుకోవలసి ఉంటుంది. ఎవరైనా చందాదారుడు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాల ద్వారా ఈ పథకంలో చేరినట్లైతే, క్లెయిమ్ సమయంలో కేవలం ఒక బ్యాంకు ఖాతాకు మాత్రమే చెల్లిస్తారు.

ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద చందాదారుడు ప్రమాదానికి గురై మరణించినా లేదా శాశ్వతంగా వైకల్యానికి గురైనా రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికి గురైతే రూ.1 లక్ష పరిహారం చెల్లిస్తారు. ప్రమాదంలో రెండు కళ్లు పూర్తిగా కోల్పోయినా, రెండు చేతులు/కాళ్ళు కోల్పోయినా దానిని శాశ్వత వైకల్యంగా గుర్తిస్తారు. అదే ఒక కాలు లేదా ఒక చెయ్యి కోల్పోయి, కంటి చూపు కోల్పోయినా దానిని పాక్షిక వైకల్యంగా గుర్తిస్తారు.సహజ విపత్తుల కారణంగా జరిగిన ప్రమాదాలు, మరణం లేదా వైకల్యం మాత్రమే ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద కవర్ అవుతుంది. ఆత్మహత్య చేసుకున్న సందర్భాల్లో ఈ పథకం వర్తించదు.

# రిటైర్మెంట్ తర్వాత నెల నెలా ఆదాయం కావాలా?

సంపాదించే వయసులోనే పదవీ విరమణ గురించి ఆలోచించాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. ఇప్పటి నుంచి మంచి ప్రణాళికతో పెట్టుబడి పెడితే రిటైర్మెంట్ తర్వాత నెల నెలా గ్యారెంటీ రిటర్న్ పొందవచ్చు. అందుకు ఏం చేయాలి? ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. మన దేశ జనాభాలో ఎక్కువ శాతం యువత ఉన్నారు. కానీ ఒక ఇరవై, ముప్పై ఏళ్ల తర్వాత ఇప్పుడు యువతరంలో ఉన్న వారంతా రిటైర్‌మెంట్ వయసుకు చేరుకుంటారు. అప్పటి ఆర్థిక అవసరాలకు అనుగుణంగా వారంతా ఒక బలమైన రిటైర్‌మెంట్ ప్లాన్ తయారు చేసుకోవడం చాలా అవసరం. నెల నెలా గ్యారెంటీ రిటర్న్స్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటే ఆర్థిక భద్రతా ఉంటుంది. అయితే.. ఇప్పటి నుంచే పదవీ విరమణ గురించి ఆలోచించడం ఎందుకు అనే భావనలో చాలా మంది ఉంటారు. ఈ అవగాహన లేమి వెనుక రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మన ముందు తరం వాళ్లు చాలా మంది పెన్షన్ వచ్చే ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ కావడం, అలాగే ప్రస్తుతం మన జనాభాలో ఎక్కువమంది యువత ఉండటంగా చెప్పుకోవచ్చు. ప్రధానంగా రిటైర్‌మెంట్ ప్లాన్ విషయంలో రెండు అంశాలు బేరీజు వేసుకోవాలి. మనకు అవసరమైన రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి? ఆ మొత్తం సమకూరడానికి ఎలాంటి మదుపు చేయాలి? అనేది చాలా ముఖ్యం. రిటైర్‌మెంట్ ఫండ్ అనే విషయంలో 4 శాతం మాత్రమే ఖర్చులకు



తీసుకోవడం అనే సూత్రం చాలా ప్రాచుర్యం పొందింది. చాలా సరళమైన ఈ విధానం 90లలో విలియం బెంజెన్ అనే ఫైనాన్షియల్ ప్లానర్ ప్రతిపాదించారు. ఈ సూత్రం ప్రకారం రిటైర్‌మెంట్ తర్వాత ప్రతీ ఏడాది పోగు చేసుకున్న ఫండ్ నుంచీ 4 శాతం తమ ఖర్చులకు తీసుకోవాలి. బెంజెన్ ప్రకారం ఇలా చేయడం వల్ల రిటర్మెంట్ తర్వాత కనీసం 33 సంవత్సరాల పాటూ ఉండే అవసరాలకు మనం పోగు చేసుకున్న ఫండ్ సరిపోతుంది. ఈ సూత్రం ప్రకారం ప్రస్తుతం నెల అవసరాలకు రూ.25 వేలు ఖర్చు పెట్టుకుంటున్న కుటుంబం ఇరవై ఏళ్ల తర్వాత ఇదే రకమైన జీవన శైలిని కొనసాగించాలంటే రూ.2.40 కోట్లు కావాల్సి వస్తుంది. రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి అనే విషయం మీద స్పష్టత వచ్చాక, ఆ మొత్తం సమకూర్చుకోవడానికి ఎలాంటి మార్గాల్లో ఎంత మదుపు చేయాలో అర్థం చేసుకోవాలి. నెల జీతం మీద ఆధారపడ్డ ఉద్యోగులు ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ పెన్షన్ స్కీం, మ్యూచువల్ ఫండ్స్ వంటివి పరిశీలించవచ్చు. రిటైర్మెంట్ ఫండ్ ఏర్పరచుకోవడానికి కాస్త రిస్క్ తీసుకునే ఉద్యోగులకు మ్యూచువల్ ఫండ్స్ సరైన మార్గంగా చెప్పుకోవచ్చు. ఈపీఎఫ్, ఎన్‌పీఎస్ లాంటి స్కీములతో పోలిస్తే కొంతం రిస్క్ ఉంటుంది. అయితే, దీర్ఘకాలం పాటు మదుపు చేస్తారు కాబట్టి రిస్క్ అంతగా ఏర్పడదు. 15 ఏళ్లు ఆ పైన మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ చేస్తే ఎలాంటి రిస్క్ ఇబ్బంది పెట్టదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాం. నెలకు రూ.20 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తున్నారు అనుకుందా వారు 20 ఏళ్ల పాటు మదుపు చేస్తే సగటున 18 శాతం రాబడి వస్తుందని అనుకుంటే వారి కార్పస్ రూ.2 కోట్ల 30 లక్షల పైన అవుతుంది. అయితే, ఈ స్థాయిలో రాబడి కష్టమే. కానీ, 12 నుంచి 15 శాతం ఇస్తున్న ఫండ్స్ చాలా ఉన్నాయి. వాటిల్లో ఇన్వెస్ట్ చేయడం మంచిది.

# 2019లో టికెట్టే ఇవ్వలేదు.. ఈసారి ఏకంగా సీఎం పోస్ట్..

ఛత్తీస్‌గఢ్ కొత్త సీఎం ప్రస్థానం

ఛత్తీస్‌గఢ్ కొత్త ముఖ్యమంత్రిగా గిరిజన నాయకుడు విష్ణుదేవ్ సాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ శాసనసభా పక్షనేతగా విష్ణుదేవ్ సాయ్‌ను బీజేపీ అధిష్టానం ఎంపికచేసింది. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన విష్ణుదేవ్.. కేంద్రమంత్రిగానూ వ్యవహరించారు. 2023 ఎన్నికల్లో గిరిజనుల ఓట్లను ఆకర్షించడంలో విష్ణుదేవ్ సాయ్ కీలకంగా వ్యవహరించారు.



ఛత్తీస్‌గఢ్ కొత్త సీఎంగా విష్ణుదేవ్ సాయ్

బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక గతంలో కేంద్రమంత్రిగా పనిచేసిన విష్ణుదేవ్ వారం రోజుల సస్పెన్స్‌కు బీజేపీ అధిష్టానం తెరదించింది. ఛత్తీస్‌గఢ్ కొత్త ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్ సాయ్‌ను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసింది. సీఎం ఏంపిక కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ.. ఎమ్మెల్యేలతో భేటీ తర్వాత నిర్ణయం తీసుకుంది. మొత్తం 54 మంది ఎమ్మెల్యేలు బీజేపే శాసనసభాపక్షనేతగా విష్ణుదేవ్ సాయ్‌ను ఎన్నుకున్నారు. విష్ణుదేవ్ సాయ్ గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. ప్రధాని మోదీ తొలి కేబినెట్‌లో కేంద్ర మంత్రిగానూ వ్యవహరించారు. మరోవైపు ఛత్తీస్‌గడ్ మాజీ సీఎం రమణ్‌సింగ్‌ను పక్కన బెడుతూ.. కొత్త వ్యక్తి వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపింది. అంతకుముందు బీజేపీ శాసనసభా పక్ష నేతను ఎన్నుకునేందుకు బీజేపీకి చెందిన 54 మంది ఎమ్మెల్యేలు రాయ్?పూర్‌లో సమావేశమయ్యారు. వీరితో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, సర్బానంద సోనోవాల్, పార్టీ జనరల్ సెక్రటరీ దుష్యంత్ కుమార్ గౌతమ్, ఛత్తీస్‌గడ్ బీజేపీ ఇంఛార్జ్ ఓమ్ మాథుర్, మరో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ భేటీ అయ్యారు. ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ శాసనసభాపక్ష నేతగా విష్ణుదేవ్ సాయ్‌ను ఎన్నుకున్నారు. 59 ఏళ్ల విష్ణుదేవ్ సాయ్ ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని కున్‌కురీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. శాసనసభ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో బీజేపీ దాదాపు క్లీన్ స్వీప్ చేయగా.. ఇందులో విష్ణుదేవ్ సాయ్ కీలకపాత్ర పోషించారు. విష్ణుదేవ్ సాయ్.. సాహు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాగా.. దుర్గ్, రాయ్‌పూర్, బిలాస్ పూర్ డివిజన్లలో ఈవర్గం జనాభా అధికంగా ఉంది. మరోవైపు విష్ణుదేవ్ సాయ్ గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు ఎంపీగా గెలిచారు.రాయ్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి 1999 నుంచి 2014 వరకూ నాలుగుసార్లు ఎంపీగా గెలుపొందారు. అయితే 2019 ఎన్నికల్లో ఆయనకు బీజేపీ అధిష్టానం టికెట్ ఇవ్వలేదు మూడుసార్లు ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధ్యక్షునిగా ఉన్నారు. ఐదురాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా ఇటీవల ఛత్తీస్‌గఢ్ శాసనసభకు ఎన్నికలు జరిగాయి. 90 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 54 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. 2018లో 68 సీట్లు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఈసారి 35 సీట్లకు పరిమితమైంది. గోండ్వానా గణతంత్ర పార్టీకి ఒక సీటు వచ్చింది. అయితే శాసనసభ ఫలితాలు వెల్లడి అయ్యి వారం రోజులు కావస్తున్నా.. సీఎంను ఎంపికచేయలేకపోతున్నారటూ కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే విష్ణుదేవ్ సాయ్‌ను ముఖ్యమంత్రిగా నియమించింది బీజేపీ అధిష్టానం.

2018 ఎన్నికల్లో గిరిజనులు అధికంగా ఉన్న సర్‌గుజా డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం ప్రదర్శించింది. ఈ డివిజన్‌లో ఉన్న 14 స్థానాలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అయితే 2023 ఎన్నికల్లో విష్ణుదేవ్ సాయ్ ప్రభావంతో ఈసారి హస్తం పార్టీకి చుక్కెదురైంది. ఈ డివిజన్‌లో మెజారిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ జనాభాలో ఎస్టీల వాటా 32 శాతం కాగా.. బీజేపీ 29 సీట్లు కేటాయించింది. వాటిలో 17చోట్ల గెలుపొందింది.

# వేలిముద్రలు లేకున్నా ఆధార్ పొందొచ్చు..




ఆధార్. ఇది ఇప్పుడు మన దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు. అయితే ఆధార్ కార్డు తప్పనిసరి కాదు అని ప్రభుత్వం ఎన్నిసార్లు చెప్పినా.. దాని అవసరం మాత్రం నిత్యం ఏదో ఒక రకంగా ఉంటూనే ఉంది. కానీ కొందరి వేలి ముద్రలు పడకపోవడంతో ఆధార్ కార్డు పొందడం కష్టంగా మారింది. అయితే అలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఒక గుడ్ న్యూస్ చెప్పింది. ఆధార్ కార్డు పొందడానికి వేలిముద్రలు తప్పనిసరిగా కావాలి. అయితే వేళ్లు లేని వారు.. వేలి ముద్రలు సరిగా పడని వారికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఐరిస్ ద్వారా ఆధార్ పొందవచ్చని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వేళ్లు లేవని, వేలి ముద్రలు సరిగా పడటం లేదన్న పేరుతో ఆధార్‌ను తిరస్కరించలేరని స్పష్టం చేశారు. తనకు చేతి వేళ్లు లేని కారణంగా ఆధార్‌లో పేరు నమోదు చేయించుకోలేక పోతున్నానంటూ కేరళకు చెందిన జోసిమల్ పీ జోస్ చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్ స్పందించారు. కేరళలోని కొట్టాయం జిల్లా కుమరకోం పట్టణంలో వేళ్లు లేని జోసిమోల్ పి.జోస్ అనే మహిళ ఇంటికెళ్లి సిబ్బంది ఆధార్ నమోదు చేసిన విషయాన్ని శనివారం కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఆమె విషయంలో మంత్రి జోక్యం చేసుకుని ఆధార్ ఇప్పించారు. వేలి ముద్రలు ఇవ్వలేని వాళ్లు ఐరిస్ స్కాన్ ద్వారా ఐరిస్ సరిగా రానివాళ్లు వేలిముద్రల ద్వారా ఆధార్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఎవరికైనా వేలి ముద్రలు, ఐరిస్ రెండూ లేకపోతే అవి లేకుండానే ఆధార్ కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. అలాంటివారు బయోమెట్రిక్ ఎక్సెప్షన్ ఎన్‌రోల్‌మెంట్ గైడ్‌లైన్స్ కింద పేరు, లింగం, చిరునామా, పుట్టిన తేదీ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. ఆ వివరాలతో కూడిన బయోమెట్రిక్స్ ఇస్తే సరిపోతుందని తెలిపారు. వాళ్ల దగ్గర ఏయే అంశాలు లేవో ఆ వివరాలను ఎన్‌రోల్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడంతోపాటు.. మార్గదర్శకాలకు అనుగుణంగా ఫొటోగ్రాఫ్ తీసుకోవాలని సూచించారు. ఈ నిబంధనలను పాటించిన అనంతరం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ సూపర్‌వైజర్ ధ్రువీకరిస్తే సరిపోతుందని వెల్లడించారు. ఇక జోసిమల్ చేసిన విజ్ఞప్తితో అదే రోజే యూఐడీఏఐ అధికారులు రంగంలోకి దిగారు. కొట్టాయం జిల్లాలోని కొమరకంలో ఆమె ఇంటికి వెళ్లి ఆధార్ నెంబర్‌ను నమోదు చేయించారని రాజీవ్ చంద్రశేఖర్ ఒక ప్రకటన లో తెలిపారు. జోసిమల్‌లా ఎవరికైనా చేతివేళ్లు లేకపోయినా ఉన్నా వేలి ముద్రలు సరిగా పడక పోయినా ఇతర ఏదైనా వైకల్యం కారణంగా ముద్రలు వేయలేకపోయినా ఇతర ప్రత్యామ్నాయ బయోమెట్రిక్ విధానాల ద్వారా వారి వివరాలు నమోదు చేసుకోవాలని అన్ని ఆధార్ సర్వీస్ కేంద్రాలకు సలహా జారీ చేసినట్టు చెప్పారు.

# లా చదివి తన కేసును తనే వాదించుకున్న వ్యక్తి..

ఆ వ్యక్తి తనకు సంబంధం లేని ఒక హత్య కేసులో నిందితుడిగా చిత్రీకరింపబడ్డాడు. దీంతో చేయని తప్పుకు జైలు శిక్ష కూడా అనుభవించాడు. అయినా కుంగిపోకుండా ధైర్యంగా పోరాటం కొనసాగించాడు. న్యాయవాద విద్యను పూర్తి చేసి.. ఏకంగా లాయర్‌గా మారాడు. చివరికి తన కేసును తానే వాదించుకుని నిర్దోషిగా విడుదలయ్యాడు. అందుకోసం 12 ఏళ్లుగా న్యాయ పోరాటం చేశాడు.

లా చదివి తన కేసును తనే వాదించుకున్న వ్యక్తి

మన దేశంలో న్యాయవ్యవస్థపై చాలా నమ్మకం ఉంటుంది. అక్రమ కేసుల్లో ఇరుక్కున్న వారికి న్యాయవ్యవస్థనే నిర్దోషులుగా చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయం ఆలస్యమైనా చివరికి గెలుస్తుందని నిరూపించిన సంఘటనలు కోకొల్లలు. అదే విధంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 12 ఏళ్ల క్రితం జరిగిన జంట హత్యల కేసులో ఇరుక్కున్న ఓ వ్యక్తి.. లా చదివి ఆ కేసును వాదించి విజయం సాధించాడు. చివరికి ఆ అక్రమ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. దీంతో 12 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది.

2011 లో ఉత్తర్‌ప్రదేశ్ మీరట్‌లో ఇద్దరు కానిస్టేబుల్‌లు దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో అమిత్ చౌదరీ అనే 18 ఏళ్ల వ్యక్తిని నిందితుల్లో ఒకరిగా పోలీసులు గుర్తించారు. పోలీస్ సిబ్బంది హత్యకు గురి కావడంతో ఆ ఘటన యూపీ వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపడంతో అప్పటి సీఎం మాయావతి తీవ్రంగా స్పందించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కేసులో మొత్తం 17 మందిని నిందితులుగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. అందులో 18 ఏళ్ల అమిత్ చౌదరీ కూడా ఉన్నాడు. వారిపై ఐపీసీతోపాటు నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ కింద కఠినమైన అభియోగాలు మోపారు. అయితే ఈ ఇద్దరు కానిస్టేబుల్‌ల హత్య వెనుక కైల్ అనే క్రిమినల్ ముఠా హస్తం ఉందని పోలీసులు గుర్తించారు. ఆ ముఠాలోనే అమిత్ చౌదరి భాగమని గుర్తించిన పోలీసులు అతడిని జైలుకు తరలించారు. 2 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన అమిత్ చౌదరీ.. ఈ కేసులో తాను నిర్దోషిని అని మొర పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే లా విద్యను చదవాలని నిర్ణయించుకున్నాడు. బాగ్‌పత్‌లోని కిర్తల్ గ్రామానికి చెందిన ఒక రైతు కుమారుడైన అమిత్ చౌదరీ.. జైలు జీవితాన్ని అనుభవించినా.. తన పట్టుదలను మార్చుకోలేదు. ముజఫర్‌నగర్ జైలులో శిక్ష అనుభవిస్తున్న భయంకరమైన గ్యాంగ్‌స్టర్‌లు అనిల్ దుజానా, విక్కీ త్యాగి తనను వారి గ్యాంగ్‌లలో చేర్చుకోవడానికి ప్రయత్నించారని అమిత్ చౌదరీ పేర్కొన్నాడు. అయితే ఆ జైలులో ఉన్న జైలర్.. తనను గ్యాంగ్‌స్టర్‌లు లేని బ్యారక్‌లో ఉంచినట్లు తెలిపాడు. ఇక 2 ఏళ్ల జైలు శిక్ష తర్వాత 2013 లో బెయిల్‌పై విడుదలైన అమిత్ చౌదరి.. ఈ కేసులో తాను నిర్దోషిని అని నిరూపించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే బీఏ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎమ్ సహా పలు లా కోర్సులను చేశాడు. చివరికి బార్ కౌన్సిల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద పట్టాను అందుకున్నాడు. ఈ క్రమంలోనే తన కేసును తానే వాదించుకున్నాడు. అయితే ఆ ఇద్దరు కానిస్టేబుల్‌లను చంపిన కేసు ఎలాంటి సాక్షులు, వాంగ్మూలాలు లేకుండా నత్త నడకన సాగింది. ఈ క్రమంలోనే న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో చేరడానికి అన్ని అకడమిక్ అర్హతలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆ కేసు కోర్టు విచారణ జరపగా.. అమిత్ చౌదరీ నిందితుల తరఫున వాదించారు. ఈ క్రమంలోనే అమిత్ చౌదరీ సహా 13 మంది వ్యక్తులను ఈ కేసులో నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు సంచలన నిర్ణయం వెలువరించింది.

కానిస్టేబుళ్లు క్రిషన్‌పాల్, అమిత్ కుమార్‌లను హత్య చేయడానికి, వారి వద్ద ఉన్న తుపాకులను ఎత్తుకెళ్లేందుకు నిందితులు కుట్ర చేశారని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలం కావడంతో వారిని నిర్దోషులుగా కోర్టు గుర్తించింది. ఈ నేపథ్యంలోనే ఈ జంట హత్యల్లో అసలైన నిందితులైన సుమిత్ కైల్, నీతూ, ధర్మేంద్రలను దోషులుగా గుర్తించారు. అయితే 2013 లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుమిత్ కైల్ హత్యకు గురయ్యాడు. కానిస్టేబుల్‌లను చంపి వారి తుపాకీలను తీసుకున్నందుకు నీతుకు జీవిత ఖైదుతోపాటు రూ. 20 వేల జరిమానా కోర్టు విధించింది. తీర్పుకు ముందే ధర్మేంద్ర క్యాన్సర్‌తో మరణించాడు. అయితే భారత సైన్యంలో చేరాలనేది తన కల అని అమిత్ చౌదరీ పేర్కొన్నాడు. అయితే దానికి సిద్ధం అవుతుండగానే.. 2011 లో తన జీవితమే మారిపోయిందని పేర్కొన్నాడు. అయినప్పటికీ ఈ కేసు కారణంగా తాను లా కోర్సు చేసినట్లు తెలిపాడు. ప్రస్తుతం క్రిమినల్ జస్టిస్‌లో పీహెచ్‌డీ చేయాలనుకుంటున్నట్లు వివరించాడు.

# మీ లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి..!



మనం గుండె, కిడ్నీ ఆరోగ్యంపై పెట్టిన శ్రద్ధ.. లివర్ ఆరోగ్యంపై అంతగా పెట్టం. లివర్ మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. లివర్.. మన శరీరంలో రెస్ట్ లేకుండా పనిచేస్తూనే ఉంటుంది. ఒకే సమయంలో ఎన్నెన్నో పనులను నిర్వహిస్తుంటుంది. కణజాలాలు, కండరాలు పనిచేయటానికి అవసరమైన శక్తిని అందించే గ్లూకోజు మోతాదులను నియంత్రణలో ఉండటంలో లివర్ కీలక పాత్ర పోషిస్తుంది. రక్తంలో గ్లూకోజు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని గ్రహించి, తనలో స్టోర్ చేసుకుంటుంది. ఎప్పుడైనా గ్లూకోజు మోతాదులు పడిపోయినప్పుడు వెంటనే విడుదల చేస్తుంది. విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ బి12 వంటి పోషకాలను పెద్దమొత్తంలో నిల్వ చేసుకుంటుంది. తినే ఆహారం, వేసుకునే మందుల వాటిల్లో ఉండే విషతుల్యాలనూ కాలేయం ఎప్పటికప్పుడు ఫిల్టర్ చేస్తుంది. మనదేశంలో ఏటా 3 లక్షల మంది లివర్ సమస్యల కారణంగా మరణిస్తున్నారు నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్‌ను ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. ఎలాంటి పండ్లు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



గ్రేప్ ఫ్రూట్.. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, గ్రేప్ ఫ్రూట్‌లో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీఆక్సిడెంట్‌లు ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీరాడికల్స్ నుంచి లివర్ కణాలను రక్షిస్తాయి, బ్యాక్టీరియా నుంచి లివర్‌ను రక్షిస్తాయి. ఫ్యాటీ లివర్ కారణంగా.. లివర్‌కు కలిగే నష్టాన్ని సరిచేయడానికి గ్రేప్ ఫ్రూట్ తోడ్పడుతుంది.



యాపిల్.. రోజుకొక ఒక యాపిల్ తింటే.. లివర్ సమస్యలను దూరం చేసుకోవచ్చు. యాపిల్స్‌లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌ను డిటాక్స్ చేస్తుంది, తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. యాపిల్‌లోని ఫైబర్.. లివర్ ఫ్యాట్‌ను కూడా తగ్గించడానికి తోడ్పడుతుంది. యాపిల్స్ జీర్ణక్రియ, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.







అవకాడో.. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఈ కొవ్వులు ఒక కవచంగా పనిచేసి, సంభావ్య నష్టం నుంచి లివర్‌ను రక్షిస్తాయి. మీ డైట్‌లో అవకాడోలో చేర్చుకుంటే.. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆస్టియోపోరోసిస్ ముప్పును నివారిస్తుంది. బెర్రీస్.. స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్‌లు యాంటీఆక్సిడెంట్లు నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. హైపర్‌టెన్షన్, కొలెస్ట్రాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. బొప్పాయి.. బొప్పాయిలో విటమిన్లు, ఎంజైమ్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థకు మేలు చేస్తాయి. జీర్ణక్రియకు సహాయం చేయడం ద్వారా, బొప్పాయి లివర్‌పై పనిభారాన్ని తగ్గిస్తుంది. లివర్ మరింత సమర్థవంతంగా పనిచేయాడానికి సహాయపడుతుంది.

బ్లూబెర్రీస్.. బ్లూబెర్రీస్.. యాంటీఆక్సిడెంట్ల పవర్‌హౌస్. ఈ యాంటీఆక్సిడెంట్లు..లివర్ మంట, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి కీలకు పాత్ర పోషిస్తాయి. బ్లూబెర్రీస్ లివర్ ఫైబ్రోసిస్, ఫ్యాటీ లివర్‌ను కంట్రోల్‌లో ఉంచుతుందని పబ్‌మెడ్ సెంట్రల్‌లో ప్రచురించిన 2019 అధ్యయనంలో స్పష్టమైంది. ఇది లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

కివీ.. కివీ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడమే కాదు.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. దీనిలో అధికంగా ఉండే.. మినరల్స్, విటమిన్లు.. లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇందులో ఫ్యాటీ లివర్ వ్యాధులను ఎఫెక్టివ్‌గా నిరోధించే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి.

సిట్రస్ పండ్లు.. నారింజ, నిమ్మకాయలు, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. సిట్రస్ పండ్లలోని పోషకాలు లివర్ ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, లివర్‌ను డిటాక్స్ చేస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# పిల్లలు మలబద్ధకంతో బాధపడుతుంటే..









పెద్దవాళ్లలోనే కాదు.. పిల్లల్లోనూ మలబద్ధకం సమస్య ఇబ్బంది పెడుతుంది. ఈ జనరేషన్ పిల్లల్లో డిజిటల్ స్క్రీన్‌లు వాడకం ఎక్కువ అవ్వడం, శారీరక శ్రమ తగ్గిపోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వంటి కారణాల వల్ల చిన్నారులలోనూ మలబద్ధకం సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. మీ చిన్నారు.. టాయిలెట్‌లో ఎక్కువసేపు కూర్చుంటే, మలం విసర్జించడంలో ఇబ్బంది పడుతుంటే.. వారు మలబద్ధకంతో బాధపడుతున్నట్లు అర్థం. పిల్లలలో వారానికి మూడు లేదా అంతకంటే తక్కువ ప్రేగు కదలికలు ఉంటే మలబద్ధకంతో బాధపడుతున్నారని గుర్తించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే.. చిన్నారులలో మలబద్ధకం సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

డైటరీ ఫైబర్ పెంచండి.. మలబద్ధకం సమస్యకు చెక్ పెట్టడానికి డైటరీ ఫైబర్ ప్రభావవంతంగా పనిచేస్తాయి. మీ చిన్నారి డైట్‌లో డైట్‌రీ ఫైబర్ పుష్కలంగా ఉండే.. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు చేర్చండి. ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది, స్టూల్ మూవ్‌మెంట్‌ను సులభతరం చేస్తుంది. యాపిల్స్, బేరి, జామకాయ వంటి ఫైబర్-రిచ్ స్నాక్స్ ఇవ్వండి. పిల్లలు స్మూతీలను చాలా ఇష్టంగా తాగుతుంటారు. మీ చిన్నారికి ఫైబర్ రిచ్ స్మూతీలను ఇవ్వొచ్చు. అరటిపండ్లు, స్ట్రాబెర్రీలు, పెరుగు, చియా సీడ్స్ వేసి టేస్టీ.. టేస్టీ స్మూతీ రెడీ చేసి వారికి ఇవ్వండి.

హైడ్రేట్‌గా ఉంచండి.. సరిపడా నీళ్లు తాగకపోయినా.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. మీ చిన్నారి సరిపడా నీళ్లు తాగుతున్నాడో లేదో చూసుకోండి. రోజుకు కనీసం 6 కప్పుల నీళ్లు తాగేలా చూసుకోండి. శరీరం హైడ్రేట్‌గా ఉంటే.. స్టూల్ మృదువుగా అవుతుంది, దీంతో స్టూల్ మూవ్‌మెంట్ సులభంగా జరుగుతుంది. వారిని హైడ్రేట్‌గా ఉంచడానికి.. ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్‌లు, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఇవ్వొచ్చు.

ప్రోబయోటిక్స్ చేర్చండి.. ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి, గట్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ పిల్లలు మలబద్ధకంతో బాధపడుతుంటే.. ఆహారంలో ప్రోబయోటిక్స్ ఎక్కువగా ఉండే పెరుగు, మజ్జిగ, యోగర్ట్ ఎక్కువగా ఇవ్వండి. ప్రొబయోటిక్స్ పేగులలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి, ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

రెగ్యూలర్ టాయిలెట్ రొటీన్‌ను అలవాటు చేయండి.. మీ చిన్నారికి.. రెగ్యూలర్ టాయిలెట్ రొటీన్‌ను అలవాటు చేయండి. ప్రతి రోజు ఒకే సమయంలో టాయిలెట్‌ని ఉపయోగించేలా చేయండి. మీ బిడ్డను రోజుకు కనీసం రెండుసార్లు 10 నిమిషాల పాటు టాయిలెట్‌లో కూర్చోబెట్టండి. వారు టాయిలెట్ సీటు వద్దకు ఫోన్‌లు, ఇతర ఆట బొమ్మలు తీసుకువెళ్లకుండా చూసుకోండి. ఈ రొటీన్ ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది.

గోరువెచ్చని నీరు తాగించండి.. ప్రతి రోజూ ఉదయం, మీ పిల్లలకు ఒక గ్లాసు గోరువెచ్చని నీరు ఇవ్వండి. అలాగే రాత్రిపూట 4 నానబెట్టిన ఎండు ద్రాక్ష ఇవ్వండి. వాళ్లు నిద్రపోయే ముందు ఆవు పాలలో నెయ్యి వేసి తాగించండి. . మలబద్ధకం కారణంగా వాళ్లు గ్యాస్, కడుపు ఉబ్బరంతో బాధపడుతుంటే.. కడుపుపై ఇంగువ రాయండి. మీ చిన్నారి మలబద్ధకంతో బాధపడుతుంటే.. పచ్చి, వేయించిన ఆహారానికి బదులుగా.. ఉడికించిన ఆహారం ఇవ్వడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఉడికించిన ఆహారం త్వరాగ జీర్ణం అవుతాయి. వారి ఆహారంలో చక్కెర పరిమాణం తగ్గించండి. జంక్, ప్రాసెస్ చేసిన ఆహారానికి దూరంగా ఉంచండి.

# ఈ డ్రింక్స్ తాగితే.. కళ్లు బాగా కనిపిస్తాయ్..!

సర్వేంద్రియానం నయనం ప్రధానం' అని పెద్దలు అంటుంటారు. కళ్లు మూసుకుని నడిస్తే.. పట్టుమని పది అడుగులు కూడా వేయలేం. నం ఏ పని చేయాలన్నా చూపు చాలా కీలకం. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, డిజిటల్‌స్క్రీన్ల వాడకం ఎక్కువ అవ్వడం వంటి కారణాల వల్ల కంటికి అనేక చిక్కులు వస్తున్నాయి. చాలామందికి కంటి చూపు క్షీణిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని రక్షించడానికి, కంటి చూపును ప్రోత్సహించడానికి పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. మీ కంటి చూపును మెరుగుపరిచే.. హెల్తీ డ్రింక్స్‌గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.



ఏబీసీ జ్యూస్.. ఆపిల్, బీట్‌రూట్, క్యారెట్‌లతో చేసింది కనుక దీనికి 'ఏబీసీ' జ్యూస్‌అని పేరు. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకొని ఒక గ్లాసు ప్రతిరోజూ ఉదయాన్నే తీసుకోవాలి. క్యారెట్‌లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది, విటమిన్ ఏ మొత్తం కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరమైన పోషకం. బీట్‌రూట్‌లో లుటిన్, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ పోషకాలు మాక్యులర్, రెటీనా ఆరోగ్యానికి తోడ్పడతాయి. యాపిల్స్‌లో బయోఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి.



పాలకూర, కాలే, బ్రకోలీ.. పాలకూర, కాలే, బ్రకోలీలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌నుంచి కంటిని రక్షిస్తాయి, అంతేకాదు, కంటి ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. ఈ జ్యూస్‌లోని లుటీన్, జియాక్సంతిన్‌లు రెటీనాకు హాని కలిగించే.. బ్లూ లైట్‌నుంచి కంటిని రక్షిస్తాయి. పాలకూర, కాలే, బ్రకోలీతో చేసిన జ్యూస్‌తరచూ తాగితే.. మీ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



బెర్రీ స్మూతీ.. బెర్రీ స్మూతీ హెల్తీనే కాదు.. టేస్టీగా కూడా ఉంటుంది. బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అవి శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడటానికి సహాయపడతాయి, కంటిని ఫ్రీరాడికల్స్‌నుంచి రక్షిస్తాయి. వయస్సుతో, కంటిలోని అనేక భాగాలు క్షీణిస్తాయి. కానీ బెర్రీలు ఈ ప్రక్రియను నెమ్మదిస్తాయి, కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. రకరకాల బెర్రీలతో స్మూతీ తయారు చేసుకుని ఎంజాయ్‌చేయండి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్‌జ్యూస్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కంటిలోని రక్తనాళాలను బలంగా, స్థిరంగా ఉంచుతుంది. విటమిన్‌సి కంటిశుక్లం ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరెంజ్‌లో ఫోలేట్‌ఉంటుంది.. ఇది కడుపులో బిడ్డ దృష్టి అభివృద్ధి సమయంలో తోడ్పడుతుంది. గర్భిణులు రోజు ఉదయం పూట ఆరెంజ్‌జ్యూస్‌తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

కొబ్బరి నీళ్లు.. కొబ్బరి నీళ్లలో విటమిన్ సీ, మినరల్స్‌తో పాటు అమైనా యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి రక్షిత కణజాలాలను మెరుగుపరచడానికి సహాయపడతాయి. కొబ్బరి నీళ్లు రోజూ తాగితే.. రక్తనాళాలు, ఆప్టిక్ నరాలకు మంచి జరుగుతుంది.

నిమ్మరసం నీళ్లు.. లెమన్ జ్యూస్‌లోని ల్యూటిన్, జియాంత్సంతిన్ ఎక్కువ పాళ్లలో ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి రోజూ నిమ్మరసం నీళ్లు తాగండి.

# పిల్లలకు గాయాలైతే.. ఇంట్లోనే ట్రీట్మెంట్...




పిల్లలు ఆడుతు న్నప్పుడు, గెంతుతున్నప్పుడు పడిపోతూ ఉంటారు, దీంతో వాళ్లకు గాయాలు అవుతూ ఉంటాయి. ఇంట్లోనే పిల్లల గాయాలకు ఎలా ట్రీట్మెంట్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

పిల్లలన్నాక అల్లరి చేయడం కామన్.. ఆ అల్లరిలో దెబ్బలు తగిలించుకోవడమూ మామూలే. అంతేకాదు, , సైకిల్ తొక్కేప్పుడు, పరిగెడుతున్నప్పుడు, గెంతుతున్నప్పుడూ కిందపడి దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు. దీంతో దెబ్బలు తగిలి రక్తకారడం, చర్మం కొట్టుకపోవడం, కందిపోవటం, చర్మం గీసుకుపోవటం చూస్తునే ఉంటాం. మరీ పెద్ద గాయాలేతై.. డాక్టర్ దగ్గరకు కచ్చితంగా తీసుకువెళ్లాలి. చిన్నగాయాలకు ఇంట్లోనే ట్రీట్మెంట్ చేయవచ్చు. పిల్లలకు గాయాలైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి చికిత్స అందించాలో ఈ స్టోరీలో చూద్దాం. పిల్లలకు తగిలిన గాయం తగిలే ముందు.. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. . లేకపోతే చేతులకు ఉన్న సూక్ష్మక్రిములు గాయానికి అంటుకుని.. ఇన్ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉంది.

గాయం నుంచి రక్తం కారటం ఆగకపోతే.. కాటన్‌తో అదిమి పట్టాలి. నెమ్మదిగా రక్తం కారటం ఆగుతుంది. చాలామంది గాయాన్ని శుభ్రం చేయకుండానే, దానిపై హైడ్రోజన్ పెరాక్సైడ్ గానీ స్పిరిట్ గానీ వేస్తూ ఉంటారు. ఇలా చేస్తే.. గాయం త్వరగా మానదు. గాయం నుంచి రక్తం కారటం ఆగిన తర్వాత.. శుభ్రమైన నీటితో కడగాలి. ఆ తర్వాత.. హైడ్రోజన్ పెరాక్సైడ్ గానీ స్పిరిట్ వేసి, యాంటీబయాటిక్ క్రీమ్ రాయాలి. ఆ తర్వాత.. గాయాన్ని శుభ్రమైన నీటితో కడగాలి. ఆ తర్వాత.. ఇన్‌ఫెక్షన్ తలెత్తకుండా చేస్తుంది. గాయం మీద బ్యాండేజీ గుడ్డతో కట్టు కట్టాలి. బ్యాండేజీని రోజూ మార్చి, కొత్తది కట్టాలి. ప్రతిసారీ గాయాన్ని శుభ్రం చేసి యాంటీబయాటిక్ క్రీమ్ రాయాలి. చెక్కు కట్టేంతవరకూ గాయం మీద నేరుగా కొబ్బరి నూనె వంటివేవీ రాయొద్దు.



చెక్కు కట్టిన తర్వాత అక్కడ దురద పెడుతుంటుంది. దీంతో గోకటానికి, చెక్కును తీయటానికి పిల్లలు ప్రయత్నిస్తుంటారు. ఇలాంటి పనులు చేయకుండా చూసుకోవాలి. గాయం మరీ పెద్దగా, లోతుగా అయినట్టయితే డాక్టర్‌ను సంప్రదించటం మంచిది. ఎందుకంటే కొన్నిసార్లు కుట్లు వేయాల్సి రావొచ్చు. యాంటీబయాటిక్ మాత్రలు అవసరపడొచ్చు. చాలాసార్లు.. పిల్లలకు గాయాలు అయినప్పుడు చర్మం కందిపోయి నల్లగా, నీలంగా మారుతుంది. అలాంటి సందర్భాల్లో కందిన ప్రాంతంలో ఐస్ ప్యాక్ పెట్టాలి. ఐస్ ముక్కలను న్యాప్‌కిన్ లేదా తువ్వాలులో చుట్టి కందిన చోట 15-20 నిమిషాల సేపు పెట్టి ఉంచాలి. గాయం తగిలని రోజు.. నాలుగైదు సార్లు ఇలా చేస్తే వాపు తగ్గుతుంది. నొప్పి కూడా తగ్గిస్తుంది. గాయం అయిన మరుసటి రోజు.. వేడి నీళ్లతో కాపడం పెట్టండి. ఇలా చేస్తే.. చర్మం నార్మల్ అవుతుంది.



# పిల్లలు మాట వినకపోతే..



కొన్నిసార్లు పిలల్లు మాట వినరు. అలాంటప్పుడు వారిని తిట్టడం కొట్టడం లాంటివి చేయకుండా కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. ఇలాంటి వాటి వల్ల పిల్లలు చాలా వరకూ మీ మాట వింటారు. పిల్లలు మన మాట వినాలంటే మనకి కొద్దిగా ఓపిక అవసరం. వారు మాట వినకపోతే కోపం రావడం సహజం. అయితే, దానిని పిల్లలపై రుద్దకూడదు. దీంతో వారు ఇంకా మొండిగా మారే అవకాశం ఉంది. కళ్ళు చూస్తూ.. పిల్లలకి ఏదైనా చెబుతున్నప్పుడు వారి కళ్ళు చూస్తూ మాట్లాడాలి. అలా చేస్తేనే వారికి అది ఇంపార్టెన్స్ అని అర్థమవుతుంది. వారిని చక్కగా పిలవండి. ఎంత ప్రేమగా పిలిస్తే వారు మీ దగ్గరికి వస్తారు. అంతేకానీ, కోపంగా పిలవకూడదు. అలా చేయొద్దు, ఇలా చేయొద్దు అని ఆంక్షలు పెట్టే బదులు.. వారికి అలా చేస్తే ఏమవుతుందో సర్ది చెప్పాలి. అప్పుడు వారు మీ మాట వింటారు. ఏదైనా ఎంచుకునేటప్పుడు వారికి అవకాశం ఇవ్వాలి. వారికి ఛాన్స్ ఇవ్వండి. ఏది కావాలో అది తీసుకోమని చెప్పండి. దీంతో వారికి కూడా ఛాన్స్ ఇచ్చారని అర్థమవుతుంది.

మెచ్చుకోవడం.. అదే విధంగా వారు ఏదైనా పనిచేసినప్పుడు వారిని మెచ్చుకోండి. దీని వల్ల వారికి ఓ రకమైన ఎంకరేజింగ్ ఉండి వారు మరిన్ని మంచి పనులు చేసేందుకు హెల్ప్ చేస్తాయి.

అప్పుడప్పుడు కోపం.. అదే విధంగా వారు మరి మొండిగా ఉన్నప్పుడు చిన్న చిన్న శిక్షలు వేయాలి. దీంతో వారికి శారీరకంగా, మానసికంగా ఉండొద్దు. అవి కూడా వారికి ఏదో యాక్టివిటీగా ఉండాలి. బొమ్మలు గీయడం లాంటివి చెప్పాలి.

మీరు కూడా అలానే.. వారు సరిగ్గా ఉండాలంటే ముందుగా మీ ప్రవర్తన సరిగ్గా ఉండాలి. ఎందుకంటే వారే మీకు రోల్ మోడల్స్ కాబట్టి. అందుకే వారికి మీరు ఏమైనా చెప్పినప్పుడు వాటిని మీరు ఫాలో అవ్వడం నేర్చుకోండి. కచ్చితంగా వారు కూడా మిమ్మల్ని చూసి నేర్చుకుంటారు.

కారణాలు తెలుసుకోవడం.. వారు మాట వినకపోతే కారణం ఏంటో కనుక్కుని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేయాలి. ఈ టిప్స్ ఫాలో అయితే వారు కచ్చితంగా మీ మాట వింటారు. ఇలా మెల్లిగా ఒక్కొక్కటి చెప్పి వారు మీ మాట వినేలా చేయండి. అంతేకానీ, కోప్పడి, చిరాకు పడితే వారు ఇంకా మొండిగా మారతారు. కోప్పడొద్దు. నెమ్మదిగా వారికి అర్థమయ్యేలా చెప్పండి. ఏదైనా బాగా చేస్తే మెచ్చుకోవడం, గిఫ్ట్స్ ఇవ్వడం వంటివి చేయండి. ఇతరుల ముందు అస్సలు వారిని తక్కువగా చేసి మాట్లాడడం వేరేవారితో పోల్చడం చేయొద్దు.



# తగ్గాల్సిందేనా!

అక్కినేని హీరో అఖిల్ అక్కినేని తన కెరీర్‌కు కీలకంగా మారిన సినిమా లెనిన్ తో మే 1న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై 'ఏజెంట్' ఫ్లాప్ తర్వాత అఖిల్ భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇదే తేదీన రామ్ చరణ్ సినిమా 'పెద్ది' విడుదలపై చర్చ నడుస్తుండటంతో బాక్సాఫీస్ క్లాష్ తప్పేలా లేదు. అయితే ఇద్దరి మధ్య స్నేహం నేపథ్యంలో విడుదల తేదీలపై పరస్పర చర్చల తర్వాత స్పష్టత వచ్చే అవకాశముందని సినీ వర్గాలు అంటున్నాయి.

ఇందులో రామ్‌చరణ్ ఆట కూలీగా కనిపించనుండటం ఆసక్తి రేపుతోంది. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గ్రామీణ నేపథ్యంలో రివేంజ్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో స్పెషల్ అట్రాక్షన్‌గా మారింది. ఇప్పటికే విడుదల చేసిన 'చికిరి చికిరి' సాంగ్ యూట్యూబ్‌లో సెన్సేషన్‌గా మారింది. అన్ని భాషల్లో కలిపి 200 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టి ఆల్‌టైమ్ రికార్డు క్రియేట్ చేసింది. ఇందులో రామ్‌చరణ్ ఆట కూలీగా కనిపించనుండటం ఆసక్తి రేపుతోంది. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గ్రామీణ నేపథ్యంలో రివేంజ్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో స్పెషల్ అట్రాక్షన్‌గా మారింది. ఇప్పటికే విడుదల చేసిన 'చికిరి చికిరి' సాంగ్ యూట్యూబ్‌లో సెన్సేషన్‌గా మారింది. అన్ని భాషల్లో కలిపి 200 మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టి ఆల్‌టైమ్ రికార్డు క్రియేట్ చేసింది.

'పెద్ది' మూవీని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న విడుదల చేస్తామని మేకర్స్ ఎప్పుడో అధికారికంగా ప్రకటించారు. అయితే షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండటంతో విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయని టాక్ వినిపిస్తోంది. మొన్నటి వరకు దసరా సీజన్‌కి షిఫ్ట్ అయిందంటూ వార్తలు రాగా ఇప్పుడు మరో డేట్ వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని మే 1 రిలీజ్ చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారట.

మరోవైపు అక్కినేని అఖిల్ నటిస్తోన్న 'లెనిన్' మూవీ కూడా మే 1నే రిలీజ్ కానుండటం చర్చనీయాంశంగా ఉంది. టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి పదేళ్లయినా ఇప్పటికీ ఒక్క హిట్టు కూడా కొట్టలేకపోయినా అఖిల్‌కి 'లెనిన్' మూవీ కీలకంగా మారింది. 'ఏజెంట్' వంటి డిజాస్టర్ తర్వాత ఆయన నటిస్తోన్న చిత్రం కావడం, అందాల తార భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండటంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే 'లెనిన్' రిలీజ్ రోజునే 'పెద్ది' విడుదలైతే అఖిల్ చిత్రానికి కచ్చితంగా పెద్ద దెబ్బేనని చెప్పాలి. 'లెనిన్'కి పాజిటివ్ టాక్ వచ్చినా 'పెద్ది' ప్రభంజనంలో ఆ సినిమా కొట్టుకుపోవడం ఖాయమని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో 'పెద్ది'కి దారిచ్చి 'లెనిన్'కి మరో డేట్ చూసుకోవాల్సిందే అన్న అభిప్రాయం వినిపిస్తోంది. అఖిల్, రామ్‌చరణ్ మధ్య మంచి స్నేహం ఉండటంతో ఈ విషయంలో ఇద్దరూ కలిసి చర్చించుకుని ఏదొక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. మొత్తానికి 'పెద్ది' రిలీజ్‌పై మేకర్స్ మరోసారి అధికారిక ప్రకటన చేస్తే గానీ ఈ కన్ఫ్యూజన్‌కి తెరపడేటట్లు కనిపించడం లేదు.

# కష్టాలు తప్పలేదు



ఆమె కళ్లు మాట్లాడతాయి. ఆమె చిరునవ్వు కోటి భావాలను పలికిస్తుంది. పుష్కర కాలం క్రితం విక్రమ్ 'నాన్న' సినిమాలో చిట్టి పాపగా మనందరి హృదయాలను కొల్లగొట్టిన ఆ చిన్నారి ఇప్పుడు గ్లోబల్ బాక్సాఫీసును షేక్ చేస్తోంది.

రణ్‌వీర్‌సింగ్ సరసన 'ధురంధర్'లో యలినాగా మెప్పించి.. ఇప్పుడు తెలుగులో 'యూఫోరియా'తో పలకరించబోతున్న సారా అర్జున్ సినీ ప్రస్థానం ఇది.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ధురంధర్ సృష్టిస్తున్న ప్రభంజనం అంతా ఇంతా కాదు. రూ.1,300 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ స్పై థ్రిల్లర్‌లో సారా నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. 'జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒక యూఫోరిక్ (అత్యంత ఆనందకరమైన) క్షణం ఒకటి ఉంటుంది. నాకు మాత్రం ధురంధర్ సినిమా చూసి అమ్మానాన్నలు కన్నీరు పెట్టుకున్న రోజు అది. నేను చదువులో టాపర్‌గా వచ్చినప్పుడు కూడా వారు అంతలా ఎమోషనల్ కాలేదు. నావల్ల వారు గర్వంగా ఫీలవడం నా కెరీర్‌లో బిగ్గెస్ట్ అచీవ్‌మెంట్" అని చెప్పుకొచ్చింది సారా. సారా తండ్రి రాజ్ అర్జున్ విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నా, ఆమెకు అవకాశాలు వెతుక్కుంటూ రాలేదు. రణ్‌వీర్‌సింగ్ వంటి స్టార్ సరసన నటించే అవకాశం కోసం ఆరు రౌండ్ల కఠినమైన ఆడిషన్ ఎదుర్కోవాల్సి వచ్చింది. క్యాస్టింగ్ డైరెక్టర్ ముకేశ్ ఛాబ్రా వద్ద తాను ఏ సినిమాకు ఆడిషన్ ఇస్తుందో కూడా తెలియకుండానే పెర్ఫార్మ్ చేసి ఈ పాత్రను దక్కించుకుంది. స్టార్ కిడ్ అయినప్పటికీ ప్రతిభను నిరూపించుకుంటేనే అవకాశాలు వస్తాయని సారా నమ్ముతుంది.

సారా దృష్టి ప్రస్తుతం టాలీవుడ్ సెన్సేనల్ డైరెక్టర్ గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యూఫోరియా'పైనే ఉంది. 'పొన్నియన్ సెల్వన్ తర్వాత విదేశాలకు వెళ్లి సినిమా కోర్సు చేయాలనుకున్నాను. కానీ, యూఫోరియా స్క్రిప్ట్ నా ఆలోచనను మార్చేసింది. ఒక నటిగా నాలోని తపనను ఈ కథ గుర్తించింది. ఇది కేవలం గ్లామర్ సినిమా కాదు, ఒక బలమైన కథ' అని సారా చెప్పుకొచ్చింది. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ధురంధర్ సినిమాలో తనకంటే పెద్దవాడైన రణ్‌వీర్‌సింగ్‌తో రొమాంటిక్ కెమిస్ట్రీపై జరుగుతున్న చర్చలపై సారా చాలా పరిణితితో సమాధానమిచ్చింది. 'కథలో పాత్రల మధ్య వయసు అంతరం ఏంటనేది స్పష్టంగా ఉంది. అది ఆ స్టోరీ డిమాండ్. స్క్రిప్ట్ ప్రకారం ఆ బంధం జస్టిఫైడ్ అని నేను భావిస్తున్నాను. నటిగా పాత్ర ప్రాధాన్యతనే నేను చూస్తాను' అని స్పష్టం చేసింది. 'ధురంధర్ 2'లో తన పాత్ర మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, యాక్షన్ సీక్వెన్స్‌లో కూడా కనిపిస్తానని సారా హింట్ ఇచ్చింది.

# మరోసారి..





యండమూరి రాసిన 'థ్రిల్లర్' నవల అప్పట్లో 'ముత్యమంత ముద్దు' పేరుతో సినిమాగా వచ్చింది. దానిని రవిరాజా పినిశెట్టి డైరెక్ట్ చేశారు. ఇప్పుడు ఆ నవలను సాయి రాజేశ్ కూడా సినిమాగా తీయబోతున్నారని యండమూరి చెబుతున్నారు.

ప్రఖ్యాత రచయితలు, రచయిత్రులు రాసిన నవలలు సినిమాలుగా రూపుదిద్దుకోవడమన్నది కొన్నేళ్ళ క్రితమే అటకెక్కేసింది. ఇప్పుడు యేడాదికి ఒకటో రెండో నవలా చిత్రాలు వస్తున్నాయి. తెలుగులో గతంలో యండమూరి వీరేంద్రనాథ్, మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన నవలలు చాలా సినిమాలుగా వచ్చాయి. యండమూరి రాసిన నవలా చిత్రాలైతే సూపర్ హిట్ అయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. యండమూరి రాసిన 'థ్రిల్లర్' నవల 1989లో 'ముత్యమంత ముద్దు' పేరుతో సినిమాగా వచ్చింది. ప్రముఖ నిర్మాత కె. ఎస్. రామారావు సోదరుడు బెనర్జీ నిర్మించిన ఈ సినిమాకు రవిరాజా పినిశెట్టి దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ , సీత జంటగా నటించిన 'ముత్యమంత ముద్దు' అప్పట్లో విమర్శకుల ప్రశంసలు అందుకుంది కానీ కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. ఈ చిత్రానికి హంసలేఖ సంగీతం అందించారు. ఆయన స్వరపర్చిన 'ప్రేమలేఖ రాశా నీకంది ఉంటది' సాంగ్ ఇప్పటికీ సంగీతాభిమానుల నోళ్ళలో నానుతూనే ఉంది. యండమూరి తన రెగ్యులర్ ఫార్మాట్ కు భిన్నంగా ఈ నవల రాశారు. దానిని రవిరాజా పినిశెట్టి ఆసక్తికరంగా తెరకెక్కించారు. నటీనటులంతా చాలా బాగా నటించారు. కానీ అప్పటి ప్రేక్షకులు ఈ కథ ఎక్కలేదు. ఇదే నవల ఇప్పుడు సినిమాగా వస్తే బాగుంటుందని చాలామంది అనుకుంటూ ఉంటారు. వారి కోరిక త్వరలోనే తీరబోతోందని తెలుస్తోంది.

ఇటీవల 'ముత్యమంత ముద్దు' సినిమా కథ, కథనం, దానికి ప్రేక్షకుల నుండి లభించిన ఆదరణ వగైరా అంశాలపై సోషల్ మీడియాలో చర్చ జరిగింది. దానికి సమాధానంగా యండమూరి వీరేంద్రనాథ్ ఓ ఆసక్తికరమైన విషయాన్ని తెలియచేశారు. 'ముత్యమంత ముద్దు' సినిమాను ఇప్పుడు ప్రముఖ దర్శకుడు, 'బేబీ' ఫేమ్ సాయిరాజేష్ తెరకెక్కిస్తున్నారని తెలిపారు. 'బేబీ' సినిమా ఘన విజయం తర్వాత సాయి రాజేష్ నిర్మాతగా బిజీ అయ్యాడు. ఆయన నిర్మించిన 'చెన్నయ్ లవ్ స్టోరీ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఇందులో కిరణ్ అబ్బవరం, శ్రీగౌరి ప్రియ జంటగా నటించారు. అయితే ఈ సినిమాను మొదట్లో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్యతో నిర్మించాలని అనుకున్నారు. కానీ ఆ తర్వాత హీరోహీరోయన్లు మారిపోయారు. కానీ యండమూరి చెప్పినట్టు 'ముత్యమంత ముద్దు'ను సాయిరాజేశ్ ఎప్పుడు తెరకెక్కిస్తారు? ఎవరితో తెరకెక్కిస్తారు? అనేది తెలియాల్సి ఉంది. ఈ తరం ఆడియెన్స్ పల్స్ తెలిసిన సాయి రాజేశ్... యండమూరి 'థ్రిల్లర్' నవలను సినిమాగా తీస్తే అది తప్పకుండా టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా నిలిచే ఆస్కారం ఉంది.

# భారీ ఆశలు

మెగా బ్రదర్ నాగబాబు వారసుడిగా 'ముకుంద' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మాస్ మూసలో చిక్కుకుపోకుండా విభిన్న చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ని సొంతం చేసుకున్నాడు. వరుసగా ప్రయోగాత్మక కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతోన్న వరుణ్ తేజ్‌కు ఇటీవల వరుస పరాజయాలు ఎదురవ్వడంతో ఆయనపై కాస్త ఒత్తిడి పెరిగిందనే మాట ఇండస్ట్రీలో వినిపిస్తోంది. వరుస డిజాస్టర్ల తర్వాత ఆయన మార్కెట్, ఇమేజ్ రెండూ ప్రశ్నార్థకంగా మారాయన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనే సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావాలన్న పట్టుదలతో వరుణ్ తేజ్ కొత్త ప్రాజెక్ట్‌లపై ఫోకస్ పెట్టారు. కెరీర్‌ను మలుపు తిప్పే ఒక బలమైన హిట్ కోసం ఆయన ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

ఈ నేపథ్యంలో వరుణ్ తేజ్ గురించి తాజాగా వినిపిస్తున్న ఓ వార్త సోషల్ మీడియాని ఊపేస్తోంది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో వరుణ్ తేజ్ సినిమా చేయబోతున్నారనే ప్రచారం నెట్టింట వైరల్‌గా మారింది, 'జవాన్' వంటి భారీ బ్లాక్‌బస్టర్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అట్లీ ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో భారీ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ మూవీ హాలీవుడ్ రేంజులో తెరకెక్కుతున్నట్లు అప్‌డేట్స్‌ని బట్టి తెలుస్తోంది. ఈ మూవీ తర్వాత వరుణ్ తేజ్‌తో పనిచేసేందుకు అట్లీ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వరుణ్ కోసం ఇప్పటికే ఆయన ఓ పవర్‌ఫుల్ కమర్షియల్ యాక్షన్ కథను సిద్ధం చేశారనే టాక్ వినిపిస్తోంది. ఈ కాంబినేషన్ నిజమైతే వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ వార్త తెలియగానే ఇదెక్కడి మాస్ కాంబోరా మావా అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోయినా వరుణ్ తేజ్ మార్కెట్‌పై మళ్లీ పాజిటివ్ బజ్‌ను తీసుకొచ్చిందని చెప్పొచ్చు.



# అన్నయ్య..



ఇండస్ట్రీలో పుకార్లు అనేవి సర్వ సాధారణం. ముఖ్యంగా హీరో హీరోయిన్లు బయట కలిసి కనిపిస్తే వారిమధ్య ఏదో ఉందని రూమర్స్ వచ్చేస్తాయి. అందులో కొన్ని నిజమయినా.. చాలావరకు అబద్దాలే ఉంటాయి.

ఈమధ్య కాలంలో ఎక్కువగా వినిపించిన రూమర్ ఏదైనా ఉంది అంటే అది బాలీవుడ్ హాట్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ .. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ని పెళ్లాడబోతుందనేదే. సూపర్ స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ తో విడాకుల తరువాత ధనుష్.. మృణాల్ ఠాకూర్ ప్రేమలో పడిపోయాడని, వీరిద్దరూ కలిసి పార్టీలకు, ఫంక్షన్స్ కి అటెండ్ కూడా అవుతున్నారని బాలీవుడ్ మీడియా తెలిపింది.

ధనుష్,మృణాల్ కలిసి ఉన్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో త్వరలోనే ఈ జంట పెళ్లి పీటలు ఎక్కనుందని వార్తలు వినిపించాయి. దానికి తగ్గట్లే మృణాల్ కూడా ప్రతి వీడియోకి తమిళ్ సాంగ్‌ని పెట్టడం, ఈ వార్తలను ఫన్నీగా తీసుకుంటున్నానని చెప్పడంతో పెళ్లి వార్తలు నిజమే అనుకున్నారు. అంతేకాకుండా ధనుష్ కుటుంబంతో మృణాల్ ఫోటోలు దిగడం, ధనుష్ సోదరి.. మృణాల్ ని ఇన్స్టాగ్రామ్ లో ఫాలో అవ్వడం ఆ వార్తలకు బలాన్ని చేకూర్చాయి.

అయితే తాజాగా మృణాల్ పెద్ద బాంబ్ పేల్చింది. ధనుష్ తనకు అన్నయ్య లాంటివాడని చెప్పి షాక్ ఇచ్చింది. తన పేరుతో ఉన్న అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ధనుష్ తో పెళ్లి వార్తలను ఆమె ఖండించిన్నట్లు ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఆ పోస్ట్ లో ధనుష్ తో తన పెళ్లి అంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని మృణాల్ తేల్చిచెప్పినట్లు ఉంది. ఇకనుంచి ఇలాంటి వార్తలను ప్రచారం చేయవద్దని వేడుకొంది. 'నా పని మాత్రమే నన్ను పరిచయం చేస్తోంది. గాసిప్ కాదు అని నేను నమ్ముతాను. ఇటీవల నా పెళ్లి వివాదం అని పిలువబడేది ఆన్‌లైన్‌లో చెలామణి అవుతోంది. నేను దాని గురించి చాలా స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ధనుష్ ఎల్లప్పుడూ నాకు సోదరుడిలాంటివాడు. మేము పంచుకునేది పూర్తిగా పరస్పర గౌరవం, వృత్తి నైపుణ్యం మాత్రమే.. ఇంకేమీ కాదు. అయితే, ఒక స్త్రీ ప్రయాణాన్ని అంగీకరించడానికి బదులుగా ఆమె వ్యక్తిగత జీవితం గురించి కథనాలను సృష్టించడంలో ప్రజలు ఎందుకు అంత ఆసక్తి చూపుతున్నారో నాకు అర్థం కావడం లేదు.నేను మౌనంగా ఉన్నాను అంటే అది ఏదో దాస్తున్నాను అని కాదు. ఎందుకంటే, నా వ్యక్తిగత జీవితానికి బహిరంగ ధృవీకరణ అవసరం లేదని నేను నమ్ముతాను. ఆడిషన్లు, తిరస్కరణలు, దీర్ఘ రాత్రులు, అచంచలమైన ఆత్మవిశ్వాసం ద్వారా నేను ఈ రోజు ఈ స్థితిలో ఉన్నాను. దాని కోసం చాలా కష్టపడ్డాను.

# ఇప్పుడు టొవినో



యంగ్ టైగర్ ఎన్టీఆర్ , మాస్ పవర్.. సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న చిత్రం 'డ్రాగన్'. బాలీవుడ్ మూవీ 'వార్ 2' మిశ్రమ ఫలితం తర్వాత, తారక్ తన విశ్వ రూపాన్ని చూపించేందుకు నీల్ తో జత కట్టడం తో అంచనాలు అంబరాన్ని తాకుతున్నాయి. ఇప్పు డు ఈ మూవీలోకి మలయాళ పవర్‌హౌస్ పెర్ఫార్మర్ టోవినో థామస్ ఎంట్రీ ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో మంటలు పుట్టిస్తోంది. ఇద్దరు అద్భుతమైన నటుల మధ్య జరిగే ఆ ఎపిక్ ఫేస్-ఆఫ్ ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖాయం. ఇక ప్రశాంత్ నీల్ గత చిత్రాలు కేజీఎఫ్, సలార్ లను మించి ఎన్టీఆర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు.మలయాళంలో 'మిన్నల్ మురళి' సినిమాతో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న టోవినో థామస్. ప్రశాంత్ నీల్ మార్క్ పవర్ ఫుల్ విలన్ గా ఎన్టీఆర్ ను ఢీ కొట్టబోతున్నారు. నీల్ సినిమాల్లో ప్రతినాయకుడి పాత్ర ఎంత బలంగా ఉంటుందో అందరికీ తెలిసిందే. గ్లోబల్ స్టార్ పవర్‌కు, మలయాళ స్టార్ యాక్టింగ్ తోడైతే వెండితెరపై యుద్ధం తథ్యమని సినీ అభిమానులు నమ్ముతున్నారు. ఇది కేవలం క్లాష్ కాదు, అసలైన మాస్ మాడ్‌నెస్! వీరిద్దరి మధ్య వచ్చే 'ఫేస్ ఆఫ్' సీన్లు థియేటర్లను షేక్ చేయడం ఖాయమని సినీ వర్గాల్లో వినిపిస్తోంది.

'వార్-2' మిగిల్చిన వేడిన చల్లార్చుతూ రికార్డుల సునామీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసేందుకు తారక్ సిద్ధమైయ్యాడు. మలయాళ వర్సటైల్ యాక్టర్ టోవినో థామస్ ఈ యుద్ధంలోకి అడుగుపెట్టడంతో, స్క్రీన్ మీద నట విస్ఫోటనం తథ్యమని సినీ వర్గాలు చెబుతున్నాయి. నీల్ మార్క్ డార్క్ విజువల్స్, నరాలను మెలిపెట్టే ఎమోషన్స్ తోడైతే, బాక్సాఫీస్ చరిత్రలో సరికొత్త రక్తచరిత్ర లిఖించబడటం ఖాయమని టాలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మరి తారక్-నీల్ కాంబోలో బాక్సాఫీస్ వద్ద అభిమానుల అంచనాలను అందుకోవడంతో పాటు ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.